
# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 108 శనివారం 07-03-2026 పేజీలు : 12 వెల : 2/-



2లో

ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప


## మరొకటి కాదు

- కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
- గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు



## దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి

- నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా- రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయన్న షా
- దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్న అమిత్ షా
- సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్లపై ప్రశంసలు
- ఆయుధాలు పట్టే వారికి ఆయుధాలతోనే సమాధానం ఇస్తామని హెచ్చరిక



## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

- 90 రోజుల్లోగా చర్యలు చేపడతామన్న సీఎం చంద్రబాబు
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి
- జాతీయ స్థాయిలోనూ పాలసీ తేవాలని కోరిన టీడీపీ

సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని

మిగతా 2లో

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

- అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి
- మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
- ర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను : సీఎం రేవంత్ రెడ్డి
- భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందంటూ ధ్వజం
- మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలని ఆశాభావం



2

అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయనని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే సన్న బియ్యం ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫామ్ హౌస్‌లో పడుకునే వారికి పేదవారి కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అందర్నీ కలుపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.



## రత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

- వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి
- భారత వ్యవహాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలన్న ప్రధాని మోదీ

వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు. "వ్యవసాయం సుదీర్ఘకాలం నుంచి దేశాభివృద్ధికి వ్యూహాత్మక స్తంభంగా ఉంది. ఆ ఆలోచనతోనే మా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేసింది. దాదాపు 10కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్లకుపైగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన

మిగతా 2లో

## సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని రిస్క్ వద్దు: వీడియో షేర్ చేసి సజ్జనార్ హెచ్చరిక

- లైకుల కోసం యువత జీవితాన్ని రిస్క్ చేయవద్దని హితవు
- రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొని యువకుడి మృతి
- ఈ వీడియోను షేర్ చేసి హెచ్చరిక చేసిన సజ్జనార్



2లో



2లో

## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్ తాజా వ్యాఖ్యలు

- ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
- యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ
- ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'
- హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా సబ్‌మెరైన్
- యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి: ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

- అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంపై స్పందించిన ఇరాన్ అధ్యక్షుడు
- కొన్ని దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయన్న మసూద్ పెజెష్కియాన్
- ఇజ్రాయెల్ పైకి అత్యాధునిక ఖోరంషహర్-4 క్షిపణుల ప్రయోగం
- ఇరాన్ నేవీని నామరూపాల్లేకుండా చేశామన్న అమెరికా
- భారీ బాంబులతో ఇరాన్ అణు కేంద్రాలపై విరుచుకుపడ్డ బి-2 బాంబర్లు



2లో



2లో

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

- బడ్జెట్ సమర్పణ సందర్భంగా ప్రకటించిన సిద్ధరామయ్య
- పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా ఈ నిర్ణయం
- 17వ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్న సిద్ధరామయ్య

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను

మాదిగల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మద్దతిస్తూ అండగా నిలిస్తే మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అధికార దుర్వినియోగానికో మూటలు సంపాదించుకోవడానికో రాజకీయాల్లోకి రాలేదని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా, మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు పాల్గొన్నారు.

**మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం :** భవిష్యత్తులో మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరు బాధ్యతతో వ్యవహరిస్తేనే అనుకున్న న్యాయాన్ని చేయగలుగుతానని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలంటూ ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. పన్నుల సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు.

**విద్యకు మా ప్రభుత్వం పెద్దపీట వేసింది :** అట్టడుగు స్థాయిలో ఉన్న మాదిగ, ఉపకులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. 'ప్రజా ప్రభుత్వం-ప్రగతి ప్రణాళిక' పేరుతో చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి అందరూ ముందుండాలన్న సీఎం అందుకు విద్య కీలక పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందరూ చదువుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిలోపు మాదిగల సమస్యలు తీర్చేందుకు నిధులిస్తామని, నివేదికలు సిద్ధం చేయాలని సీఎస్‌కు రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంను మాదిగ కులాల నేతలు సన్మానించారు.

**ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి చదువొక్కటే :** పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని చదువొక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి అని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేసేది మీరే అని మాదిగ ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తామని వివరించారు. గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందని, మాదిగలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా మీ పిల్లలు మాత్రం రాజ్యాలు ఏలాలా అని బీఆర్ఎస్ అధినేతను ఉద్దేశించి విమర్శించారు. మాదిగల సమస్యలను పరిష్కారంపై నివేదికలు తయారు చేసి కార్యాచరణ సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహాను ఆదేశించారు. వాటిపై సమీక్ష చేసి అంబేద్కర్ జయంతిలోగా మంజూరు చేస్తామని తెలియజేశారు. "మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలి. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలి. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరికుడు పాత్రలు ఇష్టం. కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను. నేను కూడా బార్బరికుడిలా బలహీనులైన మాదిగల కోసం కొట్లాడా. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది."- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**అందరం కలిసి కట్టుగా పనిచేయాలి :** అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు, సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని వివరించారు. జాతి అభివృద్ధికి అంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తన లాంటి వ్యక్తికి మంత్రిగా బాధ్యతలు ఇచ్చారని అన్నారు.

# రత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

ద్వారా లబ్ధి పొందారు. ఎంఎస్‌పీ సంస్కరణల వల్ల రైతులకు ఒకటన్నర రెట్ల ఆదాయం లభిస్తోంది. సంస్థాగత క్రెడిట్ కవరేజీ 75శాతానికి పెరిగింది. పీఎం పసల్ యోజన ద్వారా 2లక్షల కోట్ల మేర బీమా చెల్లింపులు జరిగాయి. అనేక ప్రయత్నాల వల్ల రైతుల చాలావరకు నష్టాలు తగ్గాయి. వారికి ఆర్థిక భద్రత లభించింది. ఫలితంగా వ్యవసాయ రంగం ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది."

**ఆ పంటలపై స్పెషల్ ఫోకస్..** 2026-27 బడ్జెట్‌లో జీడిపప్పు, కోకో, శ్రీగంధం లాంటి అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. వంట నూనెలు, పప్పు ధాన్యాలపై ఒక జాతీయ మిషన్, అలాగే ప్రకృతి వ్యవసాయంపై మరో జాతీయ మిషన్ ఏర్పాటు వంటివి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు. "మనం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను పెంచినప్పుడే, మన దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయిలో పోటీకి సిద్ధంగా మార్చగలం " అని మోదీ స్పష్టం చేశారు.

**సేంద్రియ వ్యవసాయంపై దృష్టి..** ప్రస్తుత ప్రపంచం ఆరోగ్యం పట్లల మరింత స్పృహతో ఉందని మోదీ అన్నారు. అందుకే సంపూర్ణ ఆరోగ్యం కోసం సేంద్రియ ఆహారంపై ప్రజలు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. "మనం రసాయన రహిత, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ఈ ప్రకృతి వ్యవసాయమే మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరువ అయ్యేలా ఒక రహదారిని నిర్మిస్తుంది" అని మోదీ అన్నారు. భారత సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయం ఒక వ్యూహాత్మక మూలస్తంభమని ఆయన నొక్కి చెప్పారు. తమ ప్రభుత్వం నిరంతరం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దాదాపు 10 కోట్ల మంది రైతులు రూ.4లక్షల కోట్ల ఎక్కువ మొత్తాన్ని పొందారని మోదీ తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ, గ్రామీణ పరివర్తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

**పాడి పరిశ్రమ పరిస్థితి ఏమిటి?**

ఇక పాడి పరిశ్రమ గురించి కూడా మోదీ కీలక విషయాలు వెల్లడించారు. జంతువులకు గాలికుంటు వ్యాధి (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్) నుంచి రక్షించేందుకు, ఇప్పటి వర కు 125 కోట్ల కంటే ఎక్కువ డోసుల టీకాలను అందించామని చెప్పారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద సాంకేతికను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. "మా ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుతోంది. ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పశుసంవర్ధక మౌలిక సదుపాయల అభివృద్ధి నిధిని (ఏహెచ్ఐడీఎఫ్)ను ప్రారంభించాం. మేను గోవర్ధన్ యోజనను అమలు చేస్తున్నాం. గోవర్ధన్ యోజనలో భాగంగా పశువ్యర్థాలను, చెత్తను వినియోగించుకుని, మన గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. పాల ద్వారా మాత్రమేకాదు, ఆవు పేడ ద్వారా కూడా ఆదాయాన్ని పొందవచ్చు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నాను."

'కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడడం రైతులకు ప్రమాదకరమని గత అనుభవాల ద్వారా తెలుసుకున్నాం. పైగా ఇది ఆదాయ మార్గాలను కూడా పరిమితం చేసేస్తుంది. అందుకే మేము పంటల వైవిధ్యం (క్రాప్ డైవర్సిఫికేషన్)పై దృష్టి సారించాం. వాస్తవానికి వ్యవసాయం అనేది రాష్ట్రాల పరిధిలోని అంశం. రాష్ట్రాలకు భారీ వ్యవసాయ బడ్జెట్లు ఉన్నాయి. రాష్టాలు వాటి బాధ్యతలను నెరవేర్చడంలో సహాయపడడానికి, మా సూచనలు సద్వినియోగం అయ్యేలా చూడడానికి మేము నిరంతరం వారిని ప్రోత్సహిస్తాం. గ్రామాలకోసం, రైతుల కోసం రాష్ట్రాలు కేటాయించే ప్రతి పైసాను చాలా తెలివిగా వినియోగించాలి' అని అన్నారు

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి : ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు "కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి" అని ఆయన శుక్రవారం ప్రకటించారు. ప్రాంతీయ శాంతికి తాము కట్టుబడి ఉన్నామని, అయితే ఇరాన్ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేసిన వారికి ఈ మధ్యవర్తిత్వం సరైన సమాధానం కావాలని ఆయన 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తమ దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

**కొనసాగుతున్న ఇరాన్ ప్రతీకారం**

అధ్యక్షుడి ప్రకటన ఒకవైపు ఉండగా.. క్షేత్రస్థాయిలో ఇరాన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ లక్ష్యంగా ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన 'ఖొర్రమ్‌షహర్-4' బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తస్నిమ్ వార్తా సంస్థ వెల్లడించింది. "ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4"లో భాగంగా 22వ విడత దాడులు మొదలయ్యాయని, ఇవి నేరుగా ఇజ్రాయెల్ భూభాగంపై విరుచుకుపడుతున్నాయని ఇస్లామిక్ రెవెల్యూషన్ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లోని సిడాన్ నగరంలో శుక్రవారం మధ్యాహ్నం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఓ నివాస భవనం దెబ్బతిన్నట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది.

**విరుచుకుపడుతున్న అమెరికా 'ఎపిక్ ఫ్యూరీ'**

మరోవైపు, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని మరింత ఉధృతం చేస్తున్నట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఫ్లోరిడాలోని టాంపాలో ఉన్న సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ నావికాదళాన్ని, క్షిపణి కేంద్రాలను తమ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయని తెలిపారు. "మేము ఈ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం, విజయం సాధించే దిశగా వెళ్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

**ఇరాన్‌కు భారీ నష్టం: అమెరికా ప్రకటన**

ఈ ఆపరేషన్ ఆరో రోజుకు చేరుకుందని, ఇరాన్ మిలటరీ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ వెల్లడించారు.

- గత 72 గంటల్లో టెహ్రాన్ పరిసరాల్లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్లు దాడులు చేశాయి.
- భూగర్భంలో దాచిన క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసేందుకు బీ-2 బాంబర్ల ద్వారా 2000 పౌండ్ల బాంబులను జారవిడిచారు.
- ఇప్పటివరకు 30కి పైగా ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచేశారు. ఇందులో రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ పరిమాణంలో ఉన్న ఓ భారీ డ్రోన్ క్యారియర్ షిప్ కూడా ఉందని, అది ప్రస్తుతం మండుతోందని కూపర్ తెలిపారు.
- అమెరికా దాడుల ఫలితంగా ఇరాన్ నుంచి వచ్చే బాలిస్టిక్ క్షిపణి దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు.
- ఇరాన్ స్పేస్ కమాండ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా దెబ్బతీశామన్నారు.

కేవలం ఇరాన్ దగ్గర ఉన్న ఆయుధాలను ధ్వంసం చేయడమే కాకుండా.. భవిష్యత్తులో వారు తిరిగి కోలుకోలేనంతగా క్షిపణి తయారీ పరిశ్రమను నేలమట్టం చేయడమే తమ తదుపరి లక్ష్యమని అమెరికా స్పష్టం చేసింది.

# ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.

గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు.

మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.

అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు.

ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.

సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

# దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి

దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ లేదా తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశా కటక్‌జిల్లాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు.

"ఈ సందర్భంగా దేశప్రజలకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్స్‌రహితంగా మారుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి నుంచి నేపాల్‌లోని పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కన్నవారిని భద్రతాదళాలు పూర్తిగా ఓడించి తమ ఆధిపత్యం చాటుకోనున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భద్రతాదళాలకు ఇది అతిపెద్ద విజయం కానుంది."

**దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం : షా**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలంటే అంతర్గత భద్రత చాలా కీలకమని అమిత్ షా పేర్కొన్నారు. దేశంలోని కీలక ప్రాంతాల్లో సీఐఎస్ఎఫ్ దళాలు పటిష్ఠ భద్రతను కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నాయని చెప్పారు.

దేశంలోని వివిధ జలాశయాలు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, పార్లమెంట్ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు రక్షణను అందిస్తున్నాయని చెప్పారు. అయితే, దేశంలో శాంతి వాతావరణం నెలకొన్నప్పుడే ఆర్థిక వృద్ధి సాకారమవుతుందని షా చెప్పుకొచ్చారు. అదేవిధంగా, దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరమని షా నొక్కి చెప్పారు. అయితే, ఆ బాధ్యతను సీఐఎస్ఎఫ్ సమర్థంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

**సీఐఎస్ఎఫ్ సేవలను ప్రశంసించిన అమిత్ షా**

ఇదిలా ఉండగా, సీఐఎస్ఎఫ్ స్థాపించి 56 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆ దళాలు సాధించిన పురోగతిని అమిత్ షా ప్రశంసించారు. సీఐఎస్ఎఫ్ చిన్న స్థాయిలో ప్రారంభమై, ప్రస్తుతం పారిశ్రామిక భద్రత రంగంలో అగ్రస్థానానికి చేరుకుందని కొనియాడారు.

దేశ చరిత్రలో ధైర్యం, త్యాగం, అంకితభావంతో ఈ దళం ప్రతి సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొందని, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిందని పేర్కొన్నారు. సీఐఎస్ఎఫ్ లేకుండా దేశ పారిశ్రామిక అభివృద్ధి దార్శనికతను ఊహించలేమన్నారు.

మరోవైపు, దేశంలోని అన్ని ఓడరేవుల భద్రతా బాధ్యతలను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రైవేట్ పరిశ్రమలకు కూడా హైబ్రిడ్ విధానంలో భద్రత అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం!**

అదేవిధంగా, 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు అమిత్ షా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలోనూ అగ్రస్థానాన్ని సాధించడం, అలాగే 2027 నాటికి దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడం, అనే ఈ తీర్మానాలను ప్రధానమంత్రి ప్రజల ముందు ఉంచారని ఆయన ఎత్తి చూపారు.

**కేంద్ర హోంమంత్రికి ఘన స్వాగతం పలికిన ఒడిశా సీఎం**

ఇదిలా ఉండగా, వివిధ ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి శుక్రవారం ఒడిశాకు చేరుకున్న అమిత్ షాకు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ భువనేశ్వర్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం భువనేశ్వర్‌లో రూ.890 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న రెండు నివాస ప్రాజెక్టులను ప్రారంభించారు.

దాంతో పాటు మూడు రిజర్వ్ బెటాలియన్‌లకు షా శంకుస్థాపన కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అసెంబ్లీ స్పీకర్ సురామ పాఢీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం. పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని రిస్క్ వద్దు: వీడియో షేర్ చేసి సజ్జనార్ హెచ్చరిక

సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వాలని, లైకుల కోసం యువత జీవితాన్ని రిస్క్ చేయవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హితవు పలికారు. ఒక యువకుడు వేగంగా కదులుతున్న రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొట్టి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి, లైఫ్‌ను రిస్క్ చేసేవారిని హెచ్చరించారు. "సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని తపన పడే వారికి ఇదో హెచ్చరిక. నడుస్తున్న రైలుకు వేలాడుతూ చేసే ఈ స్టంట్లు చూస్తుంటే ప్రాణం మీద తీపి కంటే ఫోన్లో వచ్చే లైకుల మీద ఆశ ఎక్కువైపోయినట్టుంది. ఇలాంటి తెలివితక్కువ పనుల వల్ల ఆ యువకుడికి దక్కింది ఏంటి? కేవలం ఆసుపత్రి బెడ్ లేదా అంతిమయాత్రే కదా. మీ పిచ్చి విన్యాసాలకు ప్రాణం పోయే వరకు ఆగుతారా? ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వాళ్ల గురించి కనీసం ఒక్కసారైనా ఆలోచించారా? లైకుల కోసం లైఫ్ రిస్క్ చేసేంత పిచ్చి వద్దు. ప్రాణం పోయాక ఆ రీల్స్ ఎవరూ చూడరు. మీ కుటుంబం మాత్రం జీవితాంతం కన్నీళ్లు పెడుతుంది" అని హితవు పలికారు.ది

## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్ తాజా వ్యాఖ్యలు

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం జరగాలన్నా, ఆ దేశం బేషరతుగా లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. "ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి! ఆ తర్వాత అక్కడ గొప్ప, ఆమోదయోగ్యమైన నాయకత్వం రావాలి. అప్పుడే మేము, మా మిత్రదేశాలు కలిసి ఇరాన్‌ను వినాశనం అంచుల నుంచి బయటకు తీసుకొస్తాం. ఇరాన్‌ను ఆర్థికంగా మునుపటి కంటే బలంగా తీర్చిదిద్దుతాం. ఇరాన్‌కు గొప్ప భవిష్యత్తు ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

అంతేకాకుండా తన ఎన్నికల నినాదాన్ని గుర్తుచేస్తూ.. "మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్" అంటూ కొత్త నినాదాన్ని వినిపించారు. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. క్షిపణి దాడులు, నావికాదళ దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు విస్తృతం చేయగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది.

కొన్ని రోజుల కిందట హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసి ముంచేయడం ఉద్రిక్తతలను పతాక స్థాయికి చేర్చింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో వెయ్యి మందికి పైగా మరణించగా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో డజన్ల కొద్దీ ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురుస్తుండటంతో వేలాది మంది రాజధానిని వదిలి పారిపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ట్రంప్ యుద్ధ అధికారాలను నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్‌లో సెనేట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. ప్రస్తుతానికి అమెరికా బలగాలు నేరుగా రంగంలోకి దిగకపోయినా, భవిష్యత్తులో ఆ అవకాశాన్ని వైట్‌హౌస్ కొట్టిపారేయలేదు. ఈ యుద్ధం ప్రభావం ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాలపై తీవ్రంగా పడుతోంది. హోర్ముజ్ జలసంధిలో దాడుల భయంతో నౌకల రాకపోకలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు షిప్పింగ్ సంస్థలు తమ సర్వీసులను నిలిపివేస్తున్నాయి.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించింది. ఈ మేరకు బడ్జెట్ సమర్పణ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగించడం పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.


మొబైల్ అతి వినియోగం వల్ల కంటిచూపు సమస్యలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రతలోపం తదితర సమస్యలు వస్తున్నాయి. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని నిపుణులు కూడా సూచిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వసారి. రాష్ట్రంలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డు సొంతం చేసుకున్నారు. భారతదేశంలో అత్యధికసార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు.

## త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపిస్తున్నాను: తిరుమలలో కవిత

**- భర్తతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న కవిత**

**- వేకువజామున అభిషేక సేవలో పాల్గొన్న కవిత దంపతులు**

**- నాలుగేళ్లుగా పడుతున్న మనోవేదన స్వామివారి దయతో తీరిందన్న కవిత**



త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమలలో వెల్లడించారు. తన భర్తతో కలిసి కవిత శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువజామున శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం కవిత మాట్లాడుతూ, నాలుగేళ్లుగా తాను పడుతున్న మనోవేదన వెంకటేశ్వరస్వామి వారి దయతో తీరిందని అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో శ్రీవారి మొక్కులు చెల్లించడానికి కాలినడకన వచ్చానని తెలిపారు. కవిత నిన్న రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుంచి తిరుపతి చేరుకున్నారు. ఆ తర్వాత అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 2కె రన్" కార్యక్రమం లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,








**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మార్చి06/కొండగల్ /**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా, 5వ థీమ్ అయిన "పిల్లల భద్రత ఉ డ్రగ్స్ కు అడ్డుకట్ట" అంశంపై కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్థాయిలో 2కే రన్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం గౌరవ డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ "సే నో ‾శీ డ్రగ్స్ ", "డ్రగ్ ఫ్రీ తెలంగాణ " అనే నినాదాలతో యువత ముందుకు సాగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, యువత తమ శక్తిని క్రీడలు, విద్య మరియు ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ల ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు మరియు ఇతర రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం కేవలం కొడంగల్‌కే పరిమితం కాకుండా, వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 76 గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్ పై చైతన్యం తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ ఉ ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించి డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి . రాములు నాయక్, పరిగి డీస్పీ శ్రీనివాస్, డీటీసీ డీస్పీ శ్రీనివాసులు, ఏ ఆర్ డీస్పీ వీరేష్, కొడంగల్ తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ ఉష అరి ఏం ఈ ఓ రాం రెడ్డి , మునిసిపల్ ఛైర్మన్ ప్రశాంత్, మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఈగిల్ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: మాదారంలో భారీ అవగాహన సదస్సు.ముఖ్య అతిథులుగా హాజరైన ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య ,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా / మార్చి 06.పరిగి /**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట' పై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామంలో శుక్రవారం భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సందీప్ శాండిల్య గారు మాట్లాడుతూ, డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.






అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ దీ. రాములు నాయక్, పరిగి డీస్పీ శ్రీనివాస్, ఎక్స్చేంజ్ అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది,మాదారం గ్రామం సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక సాంద్రత ప్రత్తి పంట సాగు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం



**సమస్త ప్రక్షాళనం/హత్నూర:** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర రైతువేదిక వద్ద తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి హాజరయ్యారు. శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి వల్ల చాలావరకు మొక్కల ఎత్తు తగ్గించి పూత మరియు కాత బాగా వచ్చి ప్రతి మొక్కకు కాయల సంఖ్య పెంచవచ్చు అని అన్నారు. అలాగే యాంత్రీకరణకు అనుకూలం, సుమారు ఎకరాకు 5000 రూ. వరకు తగ్గించవచ్చు అని అన్నారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన ప్రత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి మరియు గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతిలో సాగుచేసిన రైతులు పూత కాత బాగా వచ్చిందని తన సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు.కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికార సమత మాట్లాడుతూ ఉద్యానవన పంటలలో పాటించాల్సిన సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల ఉధృతి గమనుంచుట కొరకు ఎకరాకు 4-6 లింగాకర్షక బట్టలు అమర్చు కోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల నుండి వచ్చిన డా.ఎన్ .హరి మరియు జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డా.ఎన్ . స్నేహలత మరియు డా.రమేష్ గార్లు ప్రతి పంట సాగు యాజమాన్యం రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి యంగ్ ప్రొఫెషనల్-శ్రీకాంత్ మరియు ఆకాష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ జి ఎస్10 లక్షల నిధుల తో డ్వాక్రా భవనం నిర్మాణానికి భూమి పూజ ప్రారంభోత్సవం.




సమస్త ప్రక్షాళనం మోమిన్ పేట్: మార్చి 06, మోమిన్ పేట్ మండల పరిధిలోని గోవిందపూర్ గ్రామంలో ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో డ్రాక్ర భవనం గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణవేణి, గోవింద్ చేతుల మీదుగా భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మా గోవిందపూర్ గ్రామానికి డ్వాక్రా భవనం మంజూరు చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మా గ్రామానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైండ్ల బిచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జి.పోచయ్య, కావలి కృష్ణ, కావలి సురేందర్, కావాలి రవీందర్, బైండ్ల నర్సింలు, మల్లన్న పటేల్, వార్డు మెంబర్లు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ లో ప్రజా పాలన ప్రారంభం చేసిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి.




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 06/** వికారాబాద్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో భాగంగా ఇక ప్రతి మున్సిపాలిటీలో 99 రోజుల ప్రణాళికాలతో ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళికలో అనేక కార్యక్రమాలు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి వార్డులో పురపాలక సంఘం తరపున పరిశుభ్రత కార్యక్రమం పట్టణంలోని ఉన్న ప్రతి వాడు శుభ్రం చేయడం.. తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకే మరియు వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య ఆదేశాల మేరకే వార్డు నెంబర్ 10 అనంతగిరిపల్లి .లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేసిన ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమం భాగంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు వార్డు ఆఫీసర్ ఆర్ పి మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## 22వార్డు లో ప్రజా పాలన ప్రారంభం. 22 వార్డు కౌన్సిలర్ లక్ష్మి కాంత్ రెడ్డి.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మా మార్చి 06/ వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 22వ వార్డులో కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో మాట్లాడిన కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని ప్రతి వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వీధులు, కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంచడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వీరేష్ వార్డు ప్రజలుపాల్గొన్నారు

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య









**సమస్త ప్రక్షాళనం/హత్నూర:** వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మంగాపూర్ దౌల్తాబాద్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడంతోపాటు ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు అలాగే నిర్మాణం చేపట్టని ఇండ్లను రద్దు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగాపూర్ లో పర్యటించిన కలెక్టర్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ బిల్లులు వస్తున్నాయా అని లబ్ధిదారులను అడిగి వివరాలు సేకరించారు. సకాలంలో ఇందిరమ్మ బిల్లులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి రెండో విడతలు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. దౌల్తాబాద్ లోని ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువులను సరిపడా సరఫర చేయాలని ఎరువుల బుకింగ్ గురించి రైతులతో మాట్లాడారు. ఎరువుల కోసం బుకింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఏడిఏ రమాదేవి, ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తాసిల్దార్ కరుణాకర్ రావు ఈవోపీఆర్డి మహమ్మద్ యూసుఫ్, ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు.







**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 6 /** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ అయిన పిల్లల భద్రత మరియు డ్రగ్స్ నిర్మూలన పై వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 గ్రామాల చొప్పున, జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 గ్రామాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, యువత వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారో సోదాహరణంగా వివరించారు. పరిగి సబ్ డివిజన్‌లోని కొడంగల్ పట్టణంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు ముఖ్య అతిథిగా హాజరై భారీ 2ఖ రన్‌ను ప్రారంభించారు. అనంతరం పరిగి నియోజకవర్గ పరిధిలోని మాదారం గ్రామంలో ఈగల్ టీమ్ డైరెక్టర్‌తో కలిసి ఎస్పీ గారు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. దోమ మండలంలోని దోమ, దిర్సంపల్లి గ్రామాలలో; కుల్కచర్ల, బందేన్ కిచర్ల గ్రామాలలో; మరియు చెంగోముల్ పరిధిలోని మన్నెగూడ, పుదూర్, మీర్జాపూర్ గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు మరియు ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు. తాండూరు సబ్ డివిజన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, కరణ్‌కోట్ పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో యువత కోసం ప్రత్యేకంగా వాలీబాల్ మరియు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. యాలాల మండలంలోని రాస్నం, అగనూర్ గ్రామాలలో మరియు పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు మరియు మానవ హారాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వాకర్స్‌తో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల్లోని పాఠశాలలు మరియు రైతు వేదికల వద్ద ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 పై అవగాహన కల్పించారు. అలాగే నవాబుపేట మండలంలోని పుల్మామిడి, దాతాపూర్ మోడల్ స్కూల్; ధారూర్, నాగసముందర్ గ్రామాలు; కోటపల్లి, ఎన్నారం గ్రామాలు; మరియు బంట్వారం మోడల్ స్కూల్, తురుమామిడి గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ అవగాహన సదస్సులలో అధికారులు ముఖ్యంగా 'షీ టీమ్స్' (రాష్ట్రవ ఎఘఎం) ప్రాముఖ్యతను మరియు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడానికి ఉద్దేశించిన పోక్సో (రూజూూ) చట్టం గురించి, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాలలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఆటపాటల వైపు మళ్లాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని సీనియర్ పోలీస్ అధికారులు, ఈగల్ టీమ్ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రగ్స్ నివారణకు కృషి చేయండి. డీజీపీ, ఎస్ పి స్నేహ మెహ్రా:







**సమస్త ప్రక్షాళనం మోమిన్ పేట్: మార్చి 06,** తెలంగాణ పోలీస్ మార్గదర్శకత్వంలో, ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో మరియు శ్రీమతి స్నేహ మెహ్రా ఖూూ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికారాబాద్ జిల్లా గారి ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మోమిన్పేట్ మండలంలో డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాలు "పిల్లల భద్రత ఉ డ్రగ్స్ కు అడ్డుకట్ట" అనే అంశంపై నిర్వహించబడినవి. మోమిన్పేట్ మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల పాఠశాల ప్రాంగణాలలో విద్యార్థులు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మోమిన్పేట్ లోని రైతు వేదిక వద్ద కూడా ప్రజలతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత, విద్యార్థులు, మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.

ప్రజలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాల (నార్కోటిక్స్)కు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే ఆంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని, లేదా 8712671111 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీతారాం ఉ ఎస్పీ నార్కోటిక్స్ (ఈగల్ ఫోర్స్) , ఉపేందర్ ఉ డిఎస్పీ ఈగల్ ఫోర్స్, జి. వెంకట్ సీఐ మోమిన్పేట్ సర్కిల్, , అలాగే స్థానిక మండల ఎక్సైజ్ శాఖ అధికారులు ,ఎంపీడీవో, ఎంఆర్ఓ మోమిన్పేట్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు మరియు ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అని భరత్ భూషణ్ ఉ ఎస్ఐ మోమిన్పేట్ అలాగే ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపడమైనది.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మార్చి 06/ వికారాబాద్ :**శుక్రవారం ఉదయం వికారాబాద్ పట్టణ పరిధి గంగారం లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ మరియు పారిశుధ్య చర్యలపై అధికారులతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన మరియు కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణం లో 28 వ వార్డ్ ను సందర్శించి వార్డ్ సమస్య ల పై ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెహికిల్ తిరిగి 100% తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వెహికిల్ లో జియో ట్యాగింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా

# ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా , మార్చ్ 6:** శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ లు వినయ్ కుమార్ రెడ్డి, సృజన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని ఆయన. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలోని 106 గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా

### గంగ్యడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏహెచ్‌టియూ టీం ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రతపై అవగాహన సదస్సు

### సెల్ ఫోన్ ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### ఏహెచ్‌టియూ హెడ్ కానిస్టేబుల్ అలిమోద్దీన్




సమస్త ప్రక్షాళనం - నవాబుపేట్, మార్చి 06 : వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీస్ గారి ఆదేశాల మేరకు, నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగ్యడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల భద్రతపై ఏహెచ్‌టియూ టీం ఆధ్వర్యంలో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టియూ హెడ్ కానిస్టేబుల్ అలిమోద్దీన్ గారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి క్రమశిక్షణతో మెలిగితేనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని, టీనేజ్ వయసులో అనవసరపు ఆకర్షణలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల బాలికల జీవితాలు దుర్భరంగా మారుతాయని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు గమనిస్తే వెంటనే 1098 లేదా 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పోక్సో చట్టం-2012, మరియు సైబర్ భద్రత గురించి వివరిస్తూ.. సోషల్ మీడియాలో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులు, వీడియో కాల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు తెలపాలని కోరారు. వీటితో పాటు టి - సేఫ్ మొబైల్ యాప్, యాంటీ రాగింగ్, మానవ అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సైబర్ స్టాకింగ్ మరియు రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించి, సంబంధిత పాంప్లెట్లు మరియు పోస్టర్లను పంపిణీ చేశారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా ఐఋశ్రీ 100 లేదా ఏహెచ్‌టియూ వికారాబాద్ 8712670024 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగ్యడ జడ్పీహెచ్‌ఎస్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, ఏహెచ్‌టియూ టీం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తక్కువ ధరకు పెట్రోల్ కావాలా? అయితే ఇలా చేయండి.. డబ్బు ఆదా!




పెరుగుతున్న ఇంధన ధరల మధ్య పెట్రోల్, డీజిల్ ఖర్చులను తగ్గించుకోవడానికి ఇంధన క్రెడిట్ కార్డులు ఉత్తమ మార్గం. ఈ ప్రత్యేక కార్డులు ఇంధన కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లను, సర్‌ఛార్జ్ మాఫీని అందిస్తాయి. ఇండియన్ ఆయిల్ వంటి సంస్థలతో కో-బ్రాండెడ్ కార్డులు అధిక ప్రయోజనాలను కల్పిస్తాయి.

పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల మధ్య మీ ఇంధన ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటే, కో-బ్రాండెడ్ ఇంధన క్రెడిట్ కార్డులు బెస్ట్ ఆప్షన్ అవ్వొచ్చు. చాలా క్రెడిట్ కార్డులు సాధారణంగా ఇంధన ఖర్చులపై రివార్డ్ పాయింట్లను అందించవు, పెట్రోల్, డీజిల్ నింపేటప్పుడు అదనపు ప్రయోజనాలను అందించే కొన్ని ప్రత్యేక కార్డులు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసే వారి కోసం ఇంధన క్రెడిట్ కార్డులు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఈ కార్డులను ఉపయోగించి పెట్రోల్ పంపులలో చెల్లింపులు రివార్డ్ పాయింట్లను పొందుతాయి. ఈ పాయింట్లను పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లకు రీడీమ్ చేసుకోవచ్చు. చాలా కార్డులు ఇంధన సర్‌ఛార్జ్‌లను కూడా మాఫీ చేస్తాయి, ఇది వినియోగదారులకు అదనపు పొదుపును అందిస్తుంది. ప్రతి నెలా ఇంధనం కోసం చాలా ఖర్చు చేసే వారికి, ఈ కార్డులు దీర్ఘకాలంలో గణనీయమైన పొదుపును అందించగలవు.అత్యంత లాభదాయకమైన ఇంధన క్రెడిట్ కార్డులను సాధారణంగా ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలతో కలిసి జారీ చేస్తారు, వీటిలో ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందూస్తాన్ పెట్రోలియం వంటి బ్రాండ్లు ఉన్నాయి. ఇటువంటి కో-బ్రాండెడ్ కార్డులు ఆ కంపెనీ పెట్రోల్ పంపులలో ఇంధనం నింపినందుకు అధిక రివార్డ్ పాయింట్లను అందిస్తాయి. అందువల్ల ఒక కస్టమర్ అదే బ్రాండ్ పెట్రోల్ పంపులలో నిరంతరం ఇంధనం నింపుకుంటే, వారు ఎక్కువ ప్రయోజనాలను పొందవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇంధన క్రెడిట్ కార్డ్ కొనుగోలు చేసేటప్పుడు, కేవలం రివార్డ్ పాయింట్లపైనే నిర్ణయం తీసుకోకూడదు. నెలవారీ పరిమితి, రివార్డ్ పాయింట్ విలువ, వార్షిక రుసుములు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని కార్డులు ఇంధనంతో పాటు కిరాణా సామాగ్రి, యుటిలిటీ బిల్లులు లేదా ఇతర రోజువారీ ఖర్చులకు అదనపు రివార్డులను అందిస్తాయి.

ఇది కార్డు యొక్క మొత్తం ప్రయోజనాలను మరింత పెంచుతుంది. ఇంధన క్రెడిట్ కార్డుల ద్వారా సంపాదించిన రివార్డ్ పాయింట్లను పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసేటప్పుడు నేరుగా ఉపయోగించవచ్చు లేదా ఇంధన వోచర్‌లుగా మార్చవచ్చు. అయితే ఈ పాయింట్లకు గడువు తేదీ ఉంటుంది, కాబట్టి వినియోగదారులు వాటిని క్రమానుగతంగా రీడీమ్ చేసుకోవాలి. సరిగ్గా ఉపయోగించినట్లయితే, ఇంధన క్రెడిట్ కార్డులు పెట్రోల్, డీజిల్ ఖర్చులను గణనీయంగా ఆదా చేయడంలో మీకు సహాయపడతాయి.

# నాగిరెడ్డి గూడెం బీరప్ప కామరాతి కళ్యాణోత్సవం ఆహ్వానం



గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో శ్రీ బీరప్ప కామరాతి, అక్క మంకాళి వారి కళ్యాణం,జాతర మహోత్సవం మార్చి07 నుంచి 14 వరకు కురుమ సంఘం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డి అతిథిగా ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పత్రికను అందజేశారు.

## బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలపై విచారణ జరపాలి ..

### మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి

### స్వంత పార్టీ నాయకులే గడ్డపోతారంలో 15వ వార్డు అభ్యర్థిని ఓడించారు



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి 15వ వార్డు గత మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో జరిగిన పరిణామాలపై గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి స్పందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన పులిగిల్ల శ్రీనివాస్ ఓటమికి స్వంత పార్టీ నాయకులే కారణమయ్యారని ఆయన ఆరోపించారు.పార్టీ లోపలే కుట్రలు జరిగి శ్రీనివాస్ ఓటమికి దారి తీసిందని, ఇంటి దొంగలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రౌండ్ లెవెల్‌లో పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలి కానీ స్వంత పార్టీ నాయకులే మోసం చేశారని ఆయాన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కూడా నివేదిక పంపించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు ఎన్నికల సమయంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసినా కొంతమంది నాయకులు కుట్రలు చేసి ఓడించారని అన్నారు.పార్టీ సిద్ధాంతాలను పాటించని వారిని బహిష్కరించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే కృషితో గడ్డపోతారం మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుందని, భవిష్యత్తులో అభివృద్ధి పనుల్లో ముందుండేలా పనిచేస్తామని పులిగిల్ల ప్రకాష్ చారి స్పష్టం చేశారు

### మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన



గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాట నర్సమ్మ భర్త యాట రామచంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాట రామచంద్రయ్య మృతిపై సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడెం బీరప్ప జాతరకు ఆహ్వానం

### - మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌కు

### - వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి



: గుమ్మడిదల మండల పరిధిలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో ఈనెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు బీరప్ప జాతర నిర్వహించనున్నారు. జాతరలో భాగంగా 9వ తేదీన బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవం, గావు పట్టుట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, దేవాలయ నిర్వాహకులు గుమ్మడిదల పురపాలక సంఘం చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డికి జాతరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మల్ల రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీశైలం యాదవ్, కృష్ణ యాదవ్, వెంకట్రాంరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

## సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామానికి చెందిన యాదగిరి చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మరణంపై సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్ రాజశేఖర్, నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటేష్, మంగయ్య, మురళి, పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎక్కడో క్షిపణుల మోత.. ఇక్కడ వంటింట్లో అంటుకున్న మంట.. పొంచి ఉన్న ఆర్థిక విపత్తు..!

యుద్ధం పేరెత్తగానే.. సరాసరి వంటింట్లోకే ప్రైస్ బాంబ్ వచ్చి పడుతుంది. చాలా మందికి ఓ డౌట్. క్షిపణులు పడేది అక్కడెక్కడో కదా.. నిజంగానే ఇక్కడ ధరలు పెరుగుతాయా అని..! కచ్చితంగా పెరుగుతాయి. అలాగే తగ్గుతాయి కూడా. మీరు ఉంటున్నది హైదరాబాద్ కావొచ్చు, విజయవాడ లేదా విశాఖ కావొచ్చు. ఒక్కో గుడ్డు దాదాపు 7 రూపాయలకు కొని ఉంటారు. ఇప్పుడెళ్లి షాప్‌లో అడగండి. ఐదు రూపాయలకొకటి ఇస్తానంటాడు. వద్దంటే అరటి పండ్లు కొని తెస్తారు ఇంట్లో వాళ్లు. కారణం.. మహా అయితే ఈ మూడు నాలుగు రోజుల్లోనే అరటిపండ్ల ధరలు విపరీతంగా పడిపోబోతున్నాయి. అవేనా.. ఉల్లి, కూరగాయల ధరలు సైతం దిగిరాబోతున్నాయి. ఇదంతా విన్నాక సామాన్యుడు సంబరపడొచ్చు. కాని, మరో రూపంలో వాత పెట్టబోతోంది యుద్ధం. గ్యాస్ బుక్ చేసి దాదాపు వారం అవుతోంది ఇంకా రావట్లేదని ఎదురుచూసే రోజులూ చూస్తాం. యూరియా కోసం మళ్లీ బారులు తీరడం చూసినా చూడొచ్చు. యూరియా కొరత వస్తే.. దిగుబడి తగ్గొచ్చు. అంటే.. దేశంలో నిత్యావసర సరుకు ధరలు భగ్గుమనడం చూడబోతున్నాం. అన్నిటికి మించి.. ఎగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు తలపట్టుకోవడమూ చూస్తాం. ఓవరాల్‌గా.. ఈ యుద్ధం సామాన్యుడిపై పెద్ద ప్రభావమే చూపించబోతోంది. ఇంతకీ వేటి ధరలు పెరుగుతాయి, ఏవి తగ్గుతాయి? డిటైల్డ్‌గా చూద్దాం..!

మధ్యధరా ప్రాంతంలో తీవ్రమవుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా కమోడిటీ ధరలు, ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ (ముడి చమురు) ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇది నేరుగా వంట నూనె ధరలను పెంచుతుండగా, సరఫరా గొలుసులో అంతరాయాలు, పెరిగిన రవాణా ఖర్చుల కారణంగా డ్రై ఫ్రూట్స్, పప్పుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఫాస్ట్-మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఖీవీజ+) రంగం కూడా దీని ప్రభావంతో నష్టపోతోంది. పెరుగుతున్న పెట్రోకెమికల్ ఇన్పుట్ ఖర్చులు మార్జిన్లను తగ్గిస్తున్నాయి. ఇది వినియోగదారులపై ద్రవ్యోల్బణ భారాన్ని పెంచి, కొనుగోలు శక్తిని తగ్గించే అవకాశం ఉంది.

### మధ్యధరాలో ఉద్రిక్తతలు.. ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తున్నాయా?

మధ్యధరా ప్రాంతంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఇంధన ధరలను తీవ్రంగా పెంచుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ వారంలో 12% కంటే ఎక్కువగా పెరిగి, బ్యారెల్ వి79.41 వద్ద ట్రేడ్ అవుతోంది. ఔ× క్రూడ్ కూడా దాదాపు బ్యారెల్ వి72.54 వద్ద కొనసాగుతోంది. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం, ప్రాంతీయ అస్థిరత పెరగడం, ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హోర్ముజ్ జలసంధి (ొతీఘుఱ శీట నశీతీఎబఓ)లో అంతరాయాలు ఏర్పడతాయనే భయాలు. గతంలో ఇలాంటి సంఘర్షణలు 1970లు, 1990లలో భారీ చమురు ధరల షాక్‌లకు దారితీశాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల నేరుగా వంట నూనెలపై ప్రభావం చూపుతోంది. అంతర్జాతీయంగా సోయాబీన్, పామాయిల్ ధరలు పెరగడంతో, టోకు వంట నూనెల ధరలు ఇప్పటికే 5% వరకు పెరిగాయి. క్రూడ్ ధరలు పెరిగినప్పుడు, ఈ నూనెలను బయోడీజిల్ ఉత్పత్తికి మళ్లించడం వల్ల, ఆహార గ్రేడ్ సప్లై తగ్గిపోతుంది. ూ&ూ +ూజ× కమోడిటీ ఇండెక్స్ కూడా ఈ పెరుగుదలను ప్రతిబింబిస్తూ, ఇటీవల 4-వారాల గరిష్టాన్ని తాకింది.

### గది సరుకులపై భారం

ఈ సంఘర్షణ ప్రభావం ఇంధనంతోనే ఆగడం లేదు, కీలకమైన ఆహార సరఫరా గొలుసులను కూడా దెబ్బతీస్తోంది. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే డ్రై ఫ్రూట్స్, నట్స్ (బాదం, పిస్తా, ఆప్రికాట్లు) ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. వ్యాపారులు 20-30% వరకు ధరలు పెరిగాయని, కొన్ని వస్తువులు రెట్టింపు అయ్యాయని చెబుతున్నారు. ఉదాహరణకు, టోకు మార్కెట్లో మామ్రా బాదం



ధర కిలో ₹1,800 నుంచి ₹2,800 కు, ఇరానీ పిస్తా ధర ₹840 నుంచి ₹1,300 కు పెరిగింది. అలాగే, భారతదేశం ఏటా మిలియన్ల టన్నులు దిగుమతి చేసుకునే కందులు (ంబతీ), మినుములు (ఖతీఘుంస), కాయధాన్యాల (ూవత్‌అశ్రీం) ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ సంఘర్షణ కొనసాగితే, లాజిస్టిక్స్ ఖర్చులు, అంతర్జాతీయ ధరల షాక్‌ల వల్ల ఈ ధరలు మరింత పెరిగి, ఆహార ద్రవ్యోల్బణం ఆందోళనలను తీవ్రతరం చేస్తాయని పరిశ్రమ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. భారతదేశం మయన్మార్, కెనడా, ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతులపై ఆధారపడటం ఈ అంతర్జాతీయ షాక్‌లకు గురిచేస్తోంది.

పెరుగుతున్న కమోడిటీ ధరలు, సరఫరా గొలుసులో అంతరాయాలు ఫాస్ట్-మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఖీవీజ+) రంగానికి సంక్లిష్టమైన సవాలుగా మారాయి. డిటర్జెంట్లు, టూత్‌పేస్ట్ నుంచి ప్యాకేజింగ్ మెటీరియల్స్ వరకు అనేక ఉత్పత్తులకు మూలమైన పెట్రోకెమికల్ ఇన్పుట్స్, క్రూడ్ ఆయిల్ నుంచే వస్తాయి. ఇవి ఖీవీజ+ కంపెనీల ఉత్పత్తి ఖర్చులలో గణనీయమైన భాగాన్ని ఆక్రమిస్తాయి. పెరుగుతున్న ఇంధన ధరలు నేరుగా తయారీ, రవాణా ఖర్చులను పెంచుతాయి, ఇది కంపెనీల లాభదాయక మార్జిన్లను (జూతీశీటఱ్ ఝతీస్త్రఱఅం) తగ్గిస్తుంది. విశ్లేషకుల అంచనాల ప్రకారం, 2026 నాటికి ఖీవీజ+ రంగ వృద్ధి 3-4% కి తగ్గుతుందని, ఇది 2025లో నమోదైన 5.2% వృద్ధి కంటే తక్కువ అని తెలుస్తోంది. దీనికి మందగించిన ఆర్థిక వృద్ధి, ధరల ఒత్తిడి కారణాలుగా చెబుతున్నారు. కొన్ని నివేదికలు ప్రభుత్వ మద్దతు, అనుకూలమైన కమోడిటీ ట్రెండ్స్ తో 2026లో అధిక సింగిల్-డిజిట్ వృద్ధిని ఆశిస్తున్నప్పటికీ, ప్రస్తుత వాస్తవం పెరుగుతున్న ఖర్చులే. భౌగోళిక రాజకీయ రిస్క్ ఆహార ధరల ద్రవ్యోల్బణానికి ఒక ముఖ్యమైన డ్రైవర్, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే పెరుగుతున్న కిరాణా బిల్లులతో సతమతమవుతున్న వినియోగదారులు, విచక్షణాయుతమైన ఖర్చులను (ఁఱంఎతీవ్ఱశీఖతీఎ ంజూవఅఁఱఅస్త్ర) మరింత తగ్గించుకోవచ్చు. ప్రస్తుత రూపాయి మారకం రేటు (సుమారు వి1 కు ₹91.58) దిగుమతి చేసుకునే వస్తువుల ఖర్చును మరింత పెంచుతుంది. ఈ నేపథ్యంలో ఖీవీజ+ సంస్థలకు జాగ్రత్తగా ధరలను నిర్ణయించుకోవడం, ఖర్చులను నిర్వహించుకోవడం అవసరం.

### భవిష్యత్ అంచనాలు.. అనిశ్చితిలోనే మార్కెట్

వినియోగ వస్తువుల రంగం భవిష్యత్తు, భౌగోళిక రాజకీయ పరిస్థితి, కమోడిటీ ధరలపై దాని ప్రభావంతో ముడిపడి ఉంది. కొన్ని అంచనాలు మద్దతు పాలసీలు, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం వల్ల 2026లో ఖీవీజ+ రంగం అధిక సింగిల్-డిజిట్ వృద్ధిని సాధించగలదని భావిస్తున్నప్పటికీ, ప్రస్తుత ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రంగం పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను భరించడం, వినియోగదారుల కొనుగోలు శక్తిని నిర్వహించడం, స్థిరమైన వృద్ధి కోసం వ్యూహాలలో పెట్టుబడులు పెట్టడం వంటి వాటి మధ్య సమతుల్యం పాటించాల్సి ఉంటుంది. హోర్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల గుండా రవాణాపై మధ్యధరా అస్థిరత కొనసాగితే, అది దీర్ఘకాలిక ఆర్థిక, రాజకీయ ఒత్తిడికి దారితీయవచ్చు.

భారత్-అమెరికా మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం జరిగినట్లు రెండు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే ఆహార పదార్థాల ధరలు దిగిరానున్నాయి. అయితే భారత రైతులకు ఎలాంటి నష్టం లేకుండా.. కొన్ని వస్తువులపై మాత్రమే సుంకాలను ఈ ఒప్పందంలో భాగంగా తగ్గించారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఏ ఏ ఆహార వస్తువుల ధరలు తగ్గుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

### ×అంఞ ఖూ ంతీఘంవ ణమ్ఖ్రీ

భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. ఏ ఏ ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయంటే?(ఫోటోలు- ూఖఝఝఎ ంవశ్రీబస్త్రబ)

భారత్‌పై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇటీవలె 50 శాతం నుంచి సుంకాలు 18 శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఇటీవల భారత్-అమెరికా మధ్య కుదిరిన కొత్త తాత్కాలిక వాణిజ్య ఒప్పందం కారణంగా అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే పలు రకాల ఆహార పదార్థాల ధరలు తగ్గి.. ఊరట కలగనుంది. అయితే దేశ ప్రధాన వ్యవసాయ రంగానికి ఎలాంటి నష్టం కలగకుండా.. కొన్ని వస్తువులపై మాత్రమే సుంకాలను తగ్గించి.. ధరలు దిగివచ్చేలా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికా సుంకాలు తగ్గించినందుకు బదులుగా.. అమెరికా నుంచి భారత్‌కు వచ్చే కొన్ని ఆహార, పారిశ్రామిక ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించడం లేదా తొలగించడం చేయాల్సి



ఉంటుంది.

యాపిల్స్, తాజా పండ్లు, ప్రాసెస్ చేసిన పండ్లపై దిగుమతి సుంకాలు తగ్గనున్నాయి. అయితే భారతదేశ రైతులను కాపాడేందుకు వీటిపై కనీస దిగుమతి ధర రూల్ మాత్రం కొనసాగుతుంది.

### సోయాబీన్ ఆయిల్

భారత్‌లో వంట నూనెల అవసరాలు చాలా ఎక్కువగా ఉన్నందున.. అమెరికా నుంచి వచ్చే సోయాబీన్ ఆయిల్‌పై భారత్ సుంకాలను తగ్గించింది.

### పశువుల దాణా

పశువులు, కోళ్ల మేతలో వాడే ప్రోటీన్ పదార్థాలు, ఎర్ర జొన్నలపై దిగుమతి సుంకాలు తగ్గుతాయి. దీనివల్ల దాణా తయారీ ఖర్చు తగ్గి.. పరోక్షంగా దానిపై ఆధారపడే పలు రంగాలకు భారీ ఊహాట కలగనుంది.

### వైన్, స్పిరిట్స్

అమెరికన్ వైన్, ఇతర స్పిరిట్‌ల ధరలు కూడా తగ్గనున్నాయి. కనీస దిగుమతి ధర కొనసాగుతున్నప్పటికీ.. భారత మార్కెట్లో ఇలాంటి డ్రింక్స్ ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

### కొన్ని వస్తువులపై పాత సుంకాలే

అయితే భారతదేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం, పూర్తిగా తొలగించడం వల్ల మన దేశ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అనేక భయాందోళనలు వ్యక్తం అయిన సంగతి తెలిసిందే. దీంతో మోదీ సర్కార్ అలర్ట్ అయింది. అత్యంత సున్నితమైన వ్యవసాయ రంగాలపై ఎలాంటి ఎఫెక్ట్ పడకుండా చూసేందుకు ఆయా ఉత్పత్తులపై పాత సుంకాలే కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది.

### ప్రధాన ధాన్యాలు

గోధుమలు, వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలైన జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, బార్లీ, ఓట్స్ వంటి ఉత్పత్తులు ఈ వాణిజ్య ఒప్పందం నుంచి మినహాయించారు. దీనివల్ల వీటికి పాత సుంకాలే అమలు కానున్నాయి.

### పాల ఉత్పత్తులు

పాలు, వెన్న, నెయ్యి, పెరుగు, వెన్న నూనె వంటి ఉత్పత్తులపై పూర్తి రక్షణ కల్పించారు.

చికెన్, ఇతర మాంసాలు, బంగాళాదుంపలు, బఠానీలు, చిక్కుళ్లు, పుట్టగొడుగులు వంటి వాటిపై పాత సుంకాలే అమలు కానున్నాయి.మరోవైపు.. తాజాగా కుదిరిన ట్రేడ్ డీల్‌లో భాగంగా అమెరికా కూడా కొన్ని భారతీయ ఉత్పత్తులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. ఇందులో టెక్స్టైల్స్, లెదర్, ఫార్మాస్యూటికల్స్, విమాన విడిభాగాలు మొదలైనవి ఉన్నాయి. వీటివల్ల భారతీయ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈ) భారీగా లబ్ధి చేకూరుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

# భారత్.. రష్యా చమురు కొనాలంటే అమెరికా అనుమతి కావాలా..? వాస్తవం ఏంటంటే

రష్యా నుంచి చమురు కొనాలంటే భారత్‌కు అమెరికా అనుమతి కావాలనే వాదనలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే వాస్తవాలు మాత్రం వేరే కథ చెబుతున్నాయి. ప్రస్తుతం భారత్ రోజుకు సుమారు 10 లక్షలకుపైగా బ్యారెల్ల రష్యా చమురును దిగుమతి చేసుకుంటోంది. 1.4 బిలియన్ జనాభా ఉన్న దేశానికి ఇంధన భద్రత అత్యంత కీలకం కావడంతో భారత్ తన చమురు కొనుగోళ్లను మార్కెట్ పరిస్థితులు, జాతీయ ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయిస్తోందని నిపుణులు చెబుతున్నారు. భారత రాజకీయ-మీడియా వర్గాల్లో ఇటీవలి రోజుల్లో ఒక ఆసక్తికర కథనం చర్చకు వస్తోంది. అమెరికా సుంకాల ఒత్తిడిని కొంత తగ్గించి, రష్యా చమురు కొనుగోలుకు తాత్కాలిక అవకాశం కల్పించిందనే వార్తల తర్వాత.. భారత్ రష్యా నుంచి చమురు కొనాలంటే వాషింగ్టన్ అనుమతి కావాలనే వ్యాఖ్యలు ప్రతిపక్ష నేతల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ వాదన వాస్తవ దూరమైనది. అంతేకాదు.. మీరు దీన్ని నమ్మితే భారత్ అనుసరిస్తున్న ఇంధన విధానాన్ని పూర్తిగా తప్పుగా అర్థం చేసుకున్నట్టే.

2026 ఫిబ్రవరి నాటికి భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యానే కొనసాగుతోంది. భారత రిఫైనరీలు రోజుకు సుమారు 10 లక్షల నుంచి 17 లక్షల బ్యారెల్స్ వరకు రష్యా చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. ఇది మొత్తం చమురు దిగుమతుల్లో దాదాపు 25 నుంచి 30 శాతం. అంటే నెలకు సుమారు 28 నుంచి 48 మిలియన్ బ్యారెల్స్ రష్యా నుంచి భారత్‌కు చేరుతున్నాయి. ఈ లెక్కలే ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాయి. భారత్ నిజంగా అమెరికా అనుమతితోనే రష్యా చమురు కొనుగోలు చేస్తుంటే ఇంత భారీ స్థాయిలో దిగుమతులు కొనసాగేవి కావు.

### ఇంధన భద్రతే ప్రథమ ప్రాధాన్యం

1.4 బిలియన్ జనాభా ఉన్న దేశానికి ఇంధన భద్రత అత్యంత కీలకం. భారత్ తన అవసరాల్లో 85 శాతం కంటే ఎక్కువ ముడి చమురు విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. అందుకే ధరలు, సరఫరా స్థిరత్వం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, దేశీయ ద్రవ్యోల్బణం వంటి అంశాలను సమతుల్యం చేస్తూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. రవాణా ఖర్చు, తయారీ వ్యయం, విద్యుత్ ధరలపై నేరుగా ప్రభావం చూపుతుంది. చివరికి మధ్యతరగతి కుటుంబాల ఖర్చులను కూడా అది ప్రభావితం చేస్తుంది.

### ఉక్రెయిన్ యుద్ధం తర్వాత మారిన వ్యూహం

2022లో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత్ తన ఇంధన సరఫరా వనరులను విస్తరించింది. తక్కువ ధరకు, పెద్ద పరిమాణాల్లో లభించిన రష్యా చమురు భారత రిఫైనరీలకు ఆకర్షణీయంగా మారింది. వినియోగదారులను అంతర్జాతీయ ధరల షాక్‌ల నుంచి రక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కూడా ఆ వ్యూహానికి మద్దతు ఇచ్చింది. ఆ విధానం ఇప్పటికీ కొనసాగుతోంది.

భారత్ అమెరికాతో చర్చలు జరపడం సహజమే. అలాగే రష్యా, గల్ఫ్ దేశాలు, ఇతర సరఫరాదారులతో కూడా నిరంతరం




సంప్రదింపులు కొనసాగిస్తూనే ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద దేశాల మధ్య వాణిజ్య చర్చలు, సుంకాలపై చర్చలు సాధారణమే. కానీ వాటిని అనుమతిగా భావించడం వాస్తవానికి విరుద్ధం.

### భారత వైఖరి స్పష్టం

తమ ఇంధన కొనుగోళ్లు మార్కెట్ పరిస్థితులు, జాతీయ ప్రయోజనాల ఆధారంగానే ఉంటాయి అని న్యూఢిల్లీ పలుమార్లు స్పష్టం చేసింది. రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా సుంకాలు విధించినప్పటికీ భారత్ దిగుమతులను పూర్తిగా నిలిపివేయలేదు. బదులుగా ఇతర దేశాల నుంచి కూడా సరఫరాలను విస్తరించే వ్యూహాన్ని కొనసాగించింది. ఇది లొంగుబాటు కాదు.. వ్యూహాత్మక స్వాతంత్ర్యం.

ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచ ఇంధన మార్కెట్లు ఒత్తిడిలో ఉన్నాయి. ఖతార్ కూడా తాత్కాలికంగా గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. ఇలాంటి సమయంలో బాధ్యతగల ప్రభుత్వం సరఫరా మార్గాలను తగ్గించదు.. మరింత విస్తరిస్తుంది. అందుకే భారత చమురు విధానం ఎలాంటి సిద్ధాంతాలకు బంధించబడినది కాదు. అది వ్యావహారికం, స్వతంత్రం, ఆర్థిక అవసరాలపై ఆధారపడినది. భారత్ లాంటి పెద్ద దేశం తన ఇంధన నిర్ణయాలను ఇతర దేశాలకు అప్పగించదు. అవసరమైన చోట చర్చలు జరుపుతుంది.. సరఫరాలను విస్తరిస్తుంది.. ప్రజలకు అత్యుత్తమ ఒప్పందాన్ని సాధిస్తుంది.

# విజయం వైపు రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ.. బాలెన్ షా అధికారంలోకి వస్తే భారత్‌పై ప్రభావమెంత?

నేపాల్‌లో గురువారం (మార్చి 05) జరిగిన పోలింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఖాట్మండు మాజీ మేయర్, రాపర్ బాలేంద్ర షా ఏ బాలెన్ షా నేతృత్వంలోని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ భారీ ఆధిక్యంలో ఉన్నట్లు ప్రాథమిక ట్రెండ్‌లు చూపిస్తున్నాయి. హింసాత్మక జనరల్ జెడ్ నిరసనల తర్వాత జరిగిన నేపాల్‌లో ఇది మొదటి సార్వత్రిక ఎన్నిక.నేపాల్‌లో గురువారం (మార్చి 05) జరిగిన పోలింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఖాట్మండు మాజీ మేయర్, రాపర్ బాలేంద్ర షా ఏ బాలెన్ షా నేతృత్వంలోని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ భారీ ఆధిక్యంలో ఉన్నట్లు ప్రాథమిక ట్రెండ్‌లు చూపిస్తున్నాయి. హింసాత్మక జనరల్ జెడ్ నిరసనల తర్వాత జరిగిన నేపాల్‌లో ఇది మొదటి సార్వత్రిక ఎన్నిక. ఈ నిరసనలు మునుపటి ప్రభుత్వం పతనానికి దారితీశాయి. ఆ తర్వాత తాజా ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఉన్న ట్రెండ్‌లను బట్టి చూస్తే, ఆర్‌ఎస్‌పి అఖండ మెజారిటీతో నేపాల్‌లో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఖచ్చితంగా అనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఆర్‌ఎస్‌పి అకారంలోకి వస్తే, భారతదేశం పట్ల దాని వైఖరి ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుంది?రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ నేపాల్‌లో ఒక మధ్యేవాద రాజకీయ పార్టీ. ఈ పార్టీ రాజ్యాంగ సోషలిజం, మార్కెట్ సోషలిజం, ప్రగతివాదం, భాగస్వామ్య ప్రజాస్వామ్యం, ఆర్థిక ఉదారవాదం, రాజకీయ స్వేచ్ఛకు మద్దతు ఇస్తుంది. దీనిని జూన్ 2022లో రబీ లామిచానే స్థాపించారు. జూలై 2022లో ఎన్నికల కమిషన్‌లో నమోదు చేసుకున్నారు. 2022 ఎన్నికలలో, =ూ నాల్గవ అతిపెద్ద జాతీయ పార్టీగా అవతరించింది. ఈ పార్టీ రెండుసార్లు ప్రచండ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. మొదట డిసెంబర్ 2022 నుండి ఫిబ్రవరి 2023 వరకు, రెండవది మార్చి 2024 నుండి జూలై 2024 వరకు. =ూ తనకు వేరే సంస్థ ఉండదని, తనకు కేడర్ ఉండదని, తనకు సభ్యులు మాత్రమే ఉంటారని చెబుతోంది.ఆర్‌ఎస్‌పి తన ఎన్నికల మ్యానిఫెస్టోకు "బచా పాత్ర" అని పేరు పెట్టింది. ఇది నేపాల్‌ను మధ్య-ఆదాయ దేశంగా భావిస్తోంది. పార్టీ ఐటీ ఎగుమతులకు ప్రాధాన్యత ఇస్తోంది. రాబోయే 10 సంవత్సరాలలో దేశ ఆర్థికాభివృద్ధి వి30 బిలియన్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. పాత రాజకీయ వ్యవస్థను అవినీతి నుండి విముక్తి చేయడానికి 1990 నాటి అన్ని ప్రభుత్వ ఆస్తులను ఆడిట్ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దానికి "నేపాల్ ఫస్ట్" అనే విధానంతో ఎన్నికల్లోకి వెళ్లింది. పార్టీ సాంప్రదాయ దౌత్యానికి




మించి మెరిట్ ఆధారిత ఇంధన దౌత్యం, డిజిటల్ సార్వభౌమత్వాన్ని పెంపొందించుకుంటామని ఆర్‌ఎస్‌పీ ఎన్నికల హామీల్లో పేర్కొంది. మొత్తంమీద, అవినీతి లేని, భవిష్యత్తు వైపు చూసే నేపాల్‌ను నిర్మించడానికి ఆర్‌ఎస్‌పి ప్రయత్నిస్తుంది.=ూ "నేపాల్ ఫస్ట్" విధానం నేపాల్‌ను భారతదేశం ఉ చైనా మధ్య వంతెనగా భావిస్తోంది. ఇది త్రైపాక్షిక ఆర్థిక ప్రయోజనాలకు దారితీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య సంబంధాన్ని మరింత పారదర్శకంగా, లావాదేవీ ఆధారితంగా, ప్రస్తుత కాలానికి సంబంధించినదిగా చేయాలని భావిస్తున్నారు. 1950 భారతదేశం-నేపాల్ ఒప్పందాన్ని పునరుద్ధరించాలని ఆర్‌ఎస్‌పీ పార్టీ పిలుపునిస్తోంది. ఇది భారతదేశానికి ఒకరకంగా శుభవార్త. రెండు దేశాల మధ్య పాత "చారిత్రక సంబంధాలను, ఆచరణాత్మక భాగస్వామ్యం ద్వారా భర్తీ చేయవచ్చు. ఇక్కడ నేపాల్ ×ు, ఇంధన ఆశయాలు భారతదేశంతో కలిసి పనిచేస్తాయి. నేపాల్ వి30 బిలియన్ ×ు లక్ష్యంగా భారతదేశ సాంకేతిక పరిశ్రమను దోహదపడుతుంది. రెండు పొరుగు దేశాల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేస్తుందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.

=ూ "నేపాల్ ఫస్ట్" విధానం దూకుడు వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని సమర్థిస్తుంది. ఇది భారతదేశంతో సమతుల్య అభివృద్ధికి కూడా మార్గం సుగమం చేస్తుంది. నేపాల్ ఆశయాలతో పొత్తు పెట్టుకోవడం ద్వారా భారతదేశ సాంప్రదాయ భద్రతా ప్రయోజనాలను మరింత బలోపేతం చేయవచ్చు. నేపాల్ చైనాను దూరం చేస్తుందని ఇది హామీ కానప్పటికీ, =ూ అధికారంలోకి వస్తే భారతదేశం-నేపాల్ సంబంధాలలో కొత్త కోణం ఉద్భవించవచ్చు. పాత రాజకీయ వ్యవస్థను మార్చడం నేపాల్ అభివృద్ధిని వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు. ఇది భారతదేశానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అందువల్ల, నేపాల్‌లో ప్రభుత్వ మార్పు భారతదేశానికి ఒక సవాలు మాత్రమే కాదు, కొత్త అవకాశాలకు ప్రవేశ ద్వారం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఒక్క దెబ్బకు అధికార యంత్రాంగం, కుటుంబం ఖతం.. ఎటాక్ ప్లాన్ బయటపెట్టిన ఇజ్రాయెల్!



ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. వరుస దాడులతో రెండు దేశాలు ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించిన ఆరు రోజుల తర్వాత, అమెరికా దాడికి సంబంధించి సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఖమేనీని చంపడానికి ఇజ్రాయెల్ – అమెరికా బ్లూ స్పారో క్షిపణులను ఉపయోగించాయి.ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. వరుస దాడులతో రెండు దేశాలు ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించిన ఆరు రోజుల తర్వాత, అమెరికా దాడికి సంబంధించి సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఖమేనీని చంపడానికి ఇజ్రాయెల్ ఉ అమెరికా బ్లూ స్పారో క్షిపణులను ఉపయోగించాయి. ఆయతుల్లాను చంపడానికి 30 క్షిపణులను ప్రయోగించారని ఇజ్రాయెల్ అధికారులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ దాడి తీవ్రతకు సుప్రీం లీడర్ ఖమేనీ నివాసం కింద ఉన్న బంకర్ కూడా పూర్తిగా ధ్వంసం అయ్యింది.

న్యూయార్క్ పోస్ట్ కథనం ప్రకారం, అనుమానం రాకుండా ఉండటానికి ఇజ్రాయెల్ అధికారులు దాడికి ముందు తమ ప్రధాన కార్యాలయాన్ని విడిచిపెట్టారు. ఆ తర్వాత బ్లూ స్పారో క్షిపణిని ఖమేనీ సమావేశం నిర్వహిస్తున్న టెహ్రాన్ నివాసం వైపు మళ్లించారు. బ్లూ స్పారో క్షిపణి ఢీకొనడానికి ముందు ఆకాశంపైన ఏడవ దశకు చేరుకుంది. ఆ తర్వాత అది టెహ్రాన్‌లోని ఖమేనీ అధికారిక నివాసాన్ని అతి వేగంగా ఢీకొట్టింది. అక్కడ ఖమేనీతో పాటు అతని సలహాదారు అలీ ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ అధిపతి మొహమ్మద్ పాక్‌పూర్ తదితరులు ప్రాణాలు కోల్పోయారు.

బ్లూ స్పారో క్షిపణి స్కడ్ క్షిపణికి నకలు. దీని పరిధి 1,240 మైళ్లు అంటే సుమారు 1,500 కి.మీ.

ఈ క్షిపణి బరువు 1,900 కిలోగ్రాములు, ఘన-ఇంధన రాకెట్. రాకెట్ బూస్టర్లు క్షిపణి వార్‌హెడ్ నుండి గాల్లోకి ఎగరగానే విడిపోతాయి.

ఈ క్షిపణిని ఖీ-15 నుండి ప్రయోగిస్తారు.

ఆయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయడానికి జ×ూా, మొసాద్ సంయుక్తంగా ఒక ఆపరేషన్‌ను సిద్ధం చేశాయి. దీని కోసం, ఇరాన్‌లో గూఢచారులను మోహరించారు. ఈ గూఢచారులు ఖమేనీపై సమాచారాన్ని సేకరించారు.

## చేతిలో తుపాకీ, ఒంటిపై సైనిక యూనిఫాం.. దేశ ప్రజలకు కీలక సందేశం ఇచ్చిన ఇరాన్ ఇమామ్!



ఇరాన్‌లోని ఖోరామాబాద్ నగరంలో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఒక విచిత్రమైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇమామ్ సైనిక యూనిఫాం ధరించి తన శుక్రవారం ప్రసంగం చేశారు. అతను చేతిలో తుపాకీ పట్టుకుని మరీ ప్రసంగించాడు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ శైలిలో ఇమామ్ ప్రసంగం చేయడమంటే, దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని, ప్రజలు ఐక్యంగా ఉండాలని ఇమామ్ సందేశం ఇచ్చారు.ఇరాన్‌లోని ఖోరామాబాద్ నగరంలో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఒక విచిత్రమైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇమామ్ సైనిక యూనిఫాం ధరించి తన శుక్రవారం ప్రసంగం చేశారు. అతను చేతిలో తుపాకీ పట్టుకుని మరీ ప్రసంగించాడు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ శైలిలో ఇమామ్ ప్రసంగం చేయడమంటే, దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని, ప్రజలు ఐక్యంగా ఉండాలని ఇమామ్ సందేశం ఇచ్చారు.

ఇదిలావుంటే, మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రమవుతోంది. శుక్రవారం (మార్చి 06), ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ రాజధానులపై భారీ వైమానిక దాడులు ప్రారంభించింది. ఇజ్రాయెల్ సైన్యం టెహ్రాన్‌పై పెద్ద ఎత్తున దాడులకు తెగబడ్డట్లు తెలిపింది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, దాడులు చాలా శక్తివంతమైనవి, అవి చుట్టుపక్కల ప్రాంతంలోని ఇళ్లను కదిలించాయి. అనేక క్షిపణి స్థావరాలకు నిలయమైన ఇరాన్ నగరం కెర్మాన్‌షా సమీపంలో కూడా అనేక పేలుళ్లు సంభవించాయని సమాచారం.

ఇజ్రాయెల్ సైన్యం తమ దాడులు ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను, క్షిపణి లాంచర్లను నాశనం చేశాయని పేర్కొంది. అదే సమయంలో, అమెరికా కూడా ఇరానియన్ డ్రోన్ క్యారియర్‌ను లక్ష్యంగా చేసుకుని చర్యకు దిగింది. ఈ నౌక ఐఆర్ఐఎస్ షాహిద్ బాఘేరి, ఇది మార్చిన కంటైనర్ షిప్ అని యుఎస్ సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు.. ఆ నౌకలో డ్రోన్ ప్రయోగాల కోసం 180 మీటర్ల పొడవైన రన్‌వే ఉంది. దాడి తర్వాత ఓడ మంటల్లో చిక్కుకుంది. ఈ వారం ప్రారంభంలో, శ్రీలంక తీరంలో ఒక ఖూ జలాంతర్గామి ఒక ఇరానియన్ యుద్ధనౌకను ముంచివేసింది. ఈ ఘటేనలో 87 మంది ఇరానియన్ నావికులు మరణించారు.

మరోవైపు, అమెరికా సైనిక స్థావరాలకు ఆతిథ్యం ఇస్తున్న కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, బహ్రెయిన్‌లపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులతో ప్రతీకారం తీర్చుకుంటోంది. అయితే, ప్రాథమిక నివేదికలు ఎటువంటి పెద్ద నష్టం జరగలేదని సూచించాయి. అటు లెబనాన్‌లో కూడా పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. దక్షిణ బీరుట్‌లో ఇజ్రాయెల్ అనేక వైమానిక దాడులను ప్రారంభించింది, దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు భద్రత కోసం పారిపోయారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ ఇరుపక్షాలకు ఉద్రిక్తతలను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. మంటలు వ్యాపించకుండా ప్రపంచం తక్షణ చర్య తీసుకోవాలని ఆయన అన్నారు.

## భారతదేశంలో చివరి రోడ్డు ఎక్కడ ఉందో మీకు తెలుసా?



భారతదేశపు చివరి రహదారిగా పిలువబడే ఈ రహదారి అనేక కారణాల వల్ల ప్రత్యేకమైనదిగా పరిగణిస్తారు. రహదారికి ఇరువైపులా సముద్రం ఉండటంతో ప్రయాణికులు ప్రత్యేకమైన సహజ దృశ్యాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్రదేశం ప్రధాన లక్షణాలు దాని పౌరాణిక చారిత్రక ప్రాముఖ్యత.. భారతదేశ దక్షిణ కొన వివిధ రకాల సహజ, చారిత్రక ఆకర్షణలకు నిలయం. భారతదేశంలోని చివరి రహదారి అత్యంత ఆసక్తికరమైన వాటిలో ఒకటి. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలోని రామేశ్వరం నుండి ప్రారంభమయ్యే జాతీయ రహదారి 87. ధనుష్కోడి గుండా అరిచల్ పాయింట్ వరకు వెళుతుంది. అరిచల్ పాయింట్ భారత ప్రధాన భూభాగంలో చివరిగా అందుబాటులో ఉండే భాగం అని చెబుతారు. భూమి ఇక్కడ ముగిసి సముద్రం ప్రారంభమయ్యే ఈ ప్రదేశం ప్రయాణికులకు ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తుంది.రామేశ్వరం నుండి అరిచల్ పాయింట్ వరకు ప్రయాణం

ఈ రహదారి రామేశ్వరం నుండి ప్రారంభమై ధనుష్కోడికి దాదాపు 20 కిలోమీటర్లు వెళుతుంది. ఒకప్పుడు సందడిగా ఉండే తీరప్రాంత పట్టణంగా ఉన్న ధనుష్కోడి ఇప్పుడు నిర్జన ప్రదేశంగా మారింది. కొన్ని కిలోమీటర్లు ముందుకు వెళితే మీరు అరిచల్ పాయింట్ అనే ఇసుక దిబ్బను చేరుకోవచ్చు.

ఇది పంబన్ ద్వీపం దక్షిణ భాగంలో ఉన్న భారతదేశంలోని చివరి భూభాగం. స్పష్టమైన రోజులలో శ్రీలంక తీరం దూరం నుండి కనిపించవచ్చని ప్రయాణికులు అంటున్నారు.

ధనుష్కోడి, పురాణాలు, చరిత్ర కలిసే ప్రదేశం.

ధనుష్కోడి ప్రాంతం పురాణాలతో ముడిపడి ఉందని భావిస్తారు. రామాయణం ప్రకారం, ఈ ప్రాంతం శ్రీరాముడు, అతని సైన్యం శ్రీలంకకు వెళ్లడానికి రామసేతును నిర్మించడం ప్రారంభించిన ప్రదేశంగా ప్రస్తావించారు. "ధనుష్కోడి" అనే పేరుకు "విల్లు బిందువు" అని అర్థం. శ్రీరాముడు తన విల్లు వంతెనను నిర్మించడం ప్రారంభించిన ప్రదేశం ఇదేనని నమ్ముతారు. అందువలన ఈ ప్రాంతం మతపరమైన, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉందని భావిస్తారు.

1964 తుఫాను విధ్వంసం:ధనుష్కోడి ఒకప్పుడు సందడిగా ఉండే ఓడరేవు పట్టణం. దీనికి రైల్వే స్టేషన్, పోస్టాఫీసు, అనేక నివాస ప్రాంతాలు ఉన్నాయి. కానీ డిసెంబర్ 1964లో వచ్చిన తీవ్రమైన తుఫాను పట్టణాన్ని పూర్తిగా నాశనం చేసింది. తీవ్రమైన తుఫాను భవనాలను ధ్వంసం చేసింది. భూమిని ముంచెత్తింది. అలాగే రైల్వే లైన్లను ధ్వంసం చేసింది. ఫలితంగా ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని నివాసయోగ్యంగా లేదని ప్రకటించింది. పట్టణ శిథిలాలు ఇప్పటికీ ఆ విపత్తును గుర్తుచేస్తాయి.

# కుంగిపోతున్న యువ భారతం.. ప్రపంచ దేశాల్లో దారుణమైన స్థానం.. కారణాలివే.!



ప్రపంచవ్యాప్తంగా 84 దేశాల్లో నిర్వహించిన 'గ్లోబల్ మైండ్ హెల్త్ ఇన్ 2025' సర్వేలో భారతీయ యువత మానసిక ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉందని తేలింది. 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల యువత మానసిక ఆరోగ్య పరంగా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 60వ స్థానంలో నిలిచారు. వీరి మైండ్ హెల్త్ కోషెంట్ (వీనా) స్కోర్ కేవలం 33 మాత్రమే నమోదైంది. దేశానికి యువతే అతి పెద్ద బలం అని మనం తరచూ గర్వంగా చెబుతుంటాం. కానీ, తాజాగా వెలువడిన ఓ గ్లోబల్ నివేదిక మాత్రం ఆ ఆత్మవిశ్వాసాన్ని కాస్త కదిలించింది. నేటి తరం యువత మానసికంగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ప్రపంచ స్థాయిలో వారి స్థితి ఆశాజనకంగా లేదని వెల్లడైంది. సాపియన్ ల్యాబ్స్ విడుదల చేసిన 'గ్లోబల్ మైండ్ హెల్త్ ఇన్ 2025' నివేదిక దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

దేశానికి యువతే అతి పెద్ద బలం అని మనం తరచూ గర్వంగా చెబుతుంటాం. కానీ, తాజాగా వెలువడిన ఓ గ్లోబల్ నివేదిక మాత్రం ఆ ఆత్మవిశ్వాసాన్ని కాస్త కదిలించింది. నేటి తరం యువత మానసికంగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ప్రపంచ స్థాయిలో వారి స్థితి ఆశాజనకంగా లేదని వెల్లడైంది. సాపియన్ ల్యాబ్స్ విడుదల చేసిన 'గ్లోబల్ మైండ్ హెల్త్ ఇన్ 2025' నివేదిక దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**పెద్దలు స్ట్రాంగ్.. యువత వీక్..**

ప్రపంచవ్యాప్తంగా 84 దేశాల్లో నిర్వహించిన ఈ సర్వేలో భారతీయ యువత మానసిక ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉందని తేలింది. 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల యువత మానసిక ఆరోగ్య పరంగా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 60వ స్థానంలో నిలిచారు. వీరి మైండ్ హెల్త్ కోషెంట్ (వీనా) స్కోర్ కేవలం 33 మాత్రమే నమోదైంది. ఇదే సమయంలో 55 ఏళ్లు పైబడినవారు మానసికంగా మరింత స్థిరంగా ఉన్నట్లు సర్వే తెలిపింది. ఈ వయసు వర్గానికి చెందిన వారి వీనా స్కోర్ 96గా ఉండగా, వారు 49వ స్థానంలో నిలిచారు. అంటే నేటి యువత కంటే పాత తరం పెద్దవారే మానసిక దృఢత్వంలో ముందున్నారని ఈ నివేదిక సూచిస్తోంది. పెద్దలు స్ట్రాంగ్.. యువత వీక్.. ప్రపంచవ్యాప్తంగా 84 దేశాల్లో నిర్వహించిన ఈ సర్వేలో భారతీయ యువత మానసిక ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగించేలా ఉందని తేలింది. 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల యువత మానసిక ఆరోగ్య పరంగా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 60వ స్థానంలో నిలిచారు. వీరి మైండ్ హెల్త్ కోషెంట్ (వీనా) స్కోర్ కేవలం 33 మాత్రమే నమోదైంది. ఇదే సమయంలో 55 ఏళ్లు పైబడినవారు మానసికంగా మరింత స్థిరంగా ఉన్నట్లు సర్వే తెలిపింది. ఈ వయసు వర్గానికి చెందిన వారి వీనా స్కోర్ 96గా ఉండగా, వారు 49వ స్థానంలో నిలిచారు. అంటే నేటి యువత కంటే పాత తరం పెద్దవారే



మానసిక దృఢత్వంలో ముందున్నారని ఈ నివేదిక సూచిస్తోంది.

**అసలు కారణాలు ఏంటి?..**

ఒకప్పుడు పిల్లలు ఉమ్మడి కుటుంబాల్లో పెరిగి, బయట ఆటలు ఆడుతూ సంతోషంగా గడిపేవారు. కానీ ఇప్పుడు జీవనశైలి పూర్తిగా మారిపోయింది. రిపోర్ట్ ప్రకారం యువతలో సుమారు 41 శాతం మంది డిప్రెషన్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

అసలు కారణాలు ఏంటి?.. ఒకప్పుడు పిల్లలు ఉమ్మడి కుటుంబాల్లో పెరిగి, బయట ఆటలు ఆడుతూ సంతోషంగా గడిపేవారు. కానీ ఇప్పుడు జీవనశైలి పూర్తిగా మారిపోయింది. రిపోర్ట్ ప్రకారం యువతలో సుమారు 41 శాతం మంది డిప్రెషన్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

**1. స్మార్ట్‌ఫోన్ ప్రభావం:**



చిన్న వయస్సు నుంచే మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడటం.

**2. ఆహారపు అలవాట్లు:**

పోషకాహారం తగ్గి, జంక్ ఫుడ్, అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం.

**3. ఒంటరితనం:**

కుటుంబ సభ్యులతో సమయం గడపకపోవడం, నిజమైన సంబంధాల కంటే వర్చువల్ ప్రపంచానికే పరిమితం కావడం.

1. స్మార్ట్‌ఫోన్ ప్రభావం: చిన్న వయస్సు నుంచే మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడటం. 2. ఆహారపు అలవాట్లు: పోషకాహారం తగ్గి, జంక్ ఫుడ్, అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం. 3. ఒంటరితనం: కుటుంబ సభ్యులతో సమయం గడపకపోవడం, నిజమైన సంబంధాల కంటే వర్చువల్ ప్రపంచానికే పరిమితం కావడం.

**భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం..**

ఈ పరిస్థితి తాత్కాలికం కాదని, తరాల మధ్య వస్తున్న పెద్ద మార్పుకు ఇది సంకేతమని సాపియన్ ల్యాబ్స్ వ్యవస్థాపకురాలు తారా త్యాగరాజన్ తెలిపారు. చిన్న చిన్న ఒత్తిడులను కూడా తట్టుకోలేకపోవడం, భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం, ఏకాగ్రత తగ్గిపోవడం వంటి సమస్యలు యువతలో పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువశక్తి ఇలా మానసిక ఒత్తిడికి లోనవడం దేశ ఆర్థిక వ్యవస్థపై, ఉత్పాదకతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానసిక ఆరోగ్యంపై ఇప్పటికైనా ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, సమాజం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. లేకపోతే దేశానికి బలం కావాల్సిన యువతౌ భవిష్యత్తులో భారంగా మారే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం.. ఈ పరిస్థితి తాత్కాలికం కాదని, తరాల మధ్య వస్తున్న పెద్ద మార్పుకు ఇది సంకేతమని సాపియన్ ల్యాబ్స్ వ్యవస్థాపకురాలు తారా త్యాగరాజన్ తెలిపారు. చిన్న చిన్న ఒత్తిడులను కూడా తట్టుకోలేకపోవడం, భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం, ఏకాగ్రత తగ్గిపోవడం వంటి సమస్యలు యువతలో పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువశక్తి ఇలా మానసిక ఒత్తిడికి లోనవడం దేశ ఆర్థిక వ్యవస్థపై, ఉత్పాదకతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానసిక ఆరోగ్యంపై ఇప్పటికైనా ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, సమాజం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. లేకపోతే దేశానికి బలం కావాల్సిన యువతౌ భవిష్యత్తులో భారంగా మారే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరిస్తోంది.

# ఈ వేసవిలో టూర్ ప్లాన్ చేస్తున్నారా?

# మనదేశంలోని ఈ అద్భుత ప్రదేశాలను అస్సలు మిస్సవద్దు..!

వేసవి కాలం ప్రారంభం కావడంతో వేడి పెరుగుతున్నందున చాలా మంది చల్లని, సహజ సౌందర్యంతో నిండిన ప్రదేశాలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. మీరు మార్చి, ఏప్రిల్‌లో ఒక ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే.. ముందుగానే సరైన గమ్యస్థానాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ప్రయాణం అనేది కేవలం ఒక ప్రదేశానికి వెళ్లడం మాత్రమే కాదు, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి అందాలను అనుభవించడం కూడా. కాబట్టి ఏప్రిల్‌లో ప్రత్యేకమైన అనుభూతిని అందించే భారతదేశంలోని కొన్ని అద్భుతమైన గమ్యస్థానాలను చూద్దాం. ఈ వేసవిలో టూర్ ప్లాన్ చేస్తున్నారా...? మనదేశంలోని ఈ అద్భుత ప్రదేశాలను అస్సలు మిస్సవద్దు..!

ముగుస్తుండటంతో పిల్లలకు వేసవి సెలవులు కూడా వస్తాయి. అందుకే మన దేశంలోని అనేక అందమైన ప్రదేశాలను అన్వేషించడానికి ఇది అద్భుతమైన సమయం. ఈ నెలలో వివిధ రాష్ట్రాల్లో సాంస్కృతిక ఉత్సవాలు, పంట పండుగలు, నూతన సంవత్సర వేడుకలు జరుగుతాయి. అలాగే కొన్ని కొండ ప్రాంతాలలో వసంత ఋతువు అందాలు పరాకాష్టకు చేరుతాయి. మైదాన ప్రాంతాల్లో వేడి పెరుగుతున్నందున చాలా మంది చల్లని, సహజ సౌందర్యంతో నిండిన ప్రదేశాలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. మీరు మార్చి, ఏప్రిల్‌లో ఒక ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే.. ముందుగానే సరైన గమ్యస్థానాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ప్రయాణం అనేది కేవలం ఒక ప్రదేశానికి వెళ్లడం మాత్రమే కాదు, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి అందాలను అనుభవించడం కూడా. కాబట్టి ఏప్రిల్‌లో ప్రత్యేకమైన అనుభూతిని అందించే భారతదేశంలోని కొన్ని అద్భుతమైన గమ్యస్థానాలను చూద్దాం.

**కేరళ –సంస్కృతి ప్రకృతి కలయిక**

దక్షిణ భారతదేశంలోని అందమైన రాష్ట్రం కేరళ (ఖవతీఖ్రీఖ) వేసవిలో విషు పండుగను జరుపుకుంటుంది. ఇది మలయాళీ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ సందర్భంగా ఇళ్లలో, దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బ్యాక్‌వాటర్స్, పచ్చని కొండ ప్రాంతాలు, ప్రశాంతమైన వాతావరణం ఈ సమయంలో పర్యాటకులకు ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తాయి.

వేసవిలో లడఖ్ సందర్శించడం ఒక ప్రత్యేక అనుభవం. సాధారణంగా మంచుతో కప్పబడిన పర్వతాలకు ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం, వసంతకాలంలో మరింత అందంగా మారుతుంది. తెలుపు, గులాబీ రంగు పువ్వులతో నిండిన చెట్లు, లోయలు



ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటాయి. శీతాకాలం తర్వాత ఈ సమయంలో రోడ్లు కూడా తెరుచుకుంటాయి కాబట్టి మఠాలు, గ్రామాలను సందర్శించడం సులభమవుతుంది.

**నాగాలాండ్ ఉ ఆలోంగ్ పండుగ ప్రత్యేకత**

ఈశాన్య భారతదేశంలోని నాగాలాండ్‌లో మార్చి, ఏప్రిల్‌లో జరుపుకుంటారు. వసంతకాలం రాక, కొత్త పంట కాలాన్ని జరుపుకునే ఈ పండుగను కొన్యాక్ తెగ ప్రజలు ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారు. రంగురంగుల సాంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, సామూహిక విందులు ఈ పండుగను మరింత ప్రత్యేకంగా చేస్తాయి.


**అరుణాచల్ ప్రదేశ్ – మోపిన్ పండుగ ఆనందం**

ప్రకృతి అందాలతో నిండిన అరుణాచల్‌ప్రదేశ్ లో ఏప్రిల్‌లో వీశీజూఱఅ ఖీవర్‌అఖుశ్రీ జరుపుకుంటారు. గాలో తెగ ప్రజలు శ్రేయస్సు, మంచి పంట కోసం ఈ పండుగను నిర్వహిస్తారు. ఈ సమయంలో సాంప్రదాయ నృత్యాలు, ఆచారాలు, స్థానిక సంస్కృతిని దగ్గరగా అనుభవించే అవకాశం ఉంటుంది. స్పష్టమైన వాతావరణం కారణంగా పర్వత మార్గాల్లో నడకలు, లోయల దృశ్యాలు ఎంతో ఆకట్టుకుంటాయి.

**నీలగిరి కొండలు – ఊటీ, కూనూర్ అందాలు**

తమిళనాడులోని నీలగిరి కొండలు ) ప్రాంతంలో ఉన్న ఊటీ, కూనూరు వంటి హిల్ స్టేషన్‌లు ఏప్రిల్‌లో సందర్శించడానికి ఉత్తమమైనవి. ఈ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. విశాలమైన తేయాకు తోటలు, దట్టమైన అడవులు, అందమైన ట్రెక్కింగ్ మార్గాలు ఈ ప్రాంతాన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. మే నెలలో భారీ రద్దీ ప్రారంభమయ్యే ముందు ఏప్రిల్‌లో ఈ ప్రదేశాలను సందర్శించడం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

# యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ఫలితాల్లో 2025 తెలుగోళ్ల సత్తా.. ఎంత మంది సెలక్ట్ అయ్యారో చూశారా?




యూపీఎస్సీ సివిల్స్ తాజా ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. ముఖ్యంగా సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. సింగరేణి సంస్థ అధ్వర్యంలో..

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాలు ఈ రోజు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో మొత్తం 958 మంది ఎంపికైనట్లు యూపీఎస్సీ వెల్లడించింది. ఇందులో జనరల్ కేటగిరీ నుంచి 317 మంది ఉండగా.. ఈడబ్ల్యూఎస్ నుంచి 104, ఓబీసీ నుంచి 306, ఎస్సీ కేటగిరీ నుంచి 158, ఎస్టీ కేటగిరీ నుంచి 73 మంది చొప్పున ఉన్నట్లు కమిషన్ పేర్కొంది. అయితే తాజా ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. ముఖ్యంగా సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. సింగరేణి సంస్థ అధ్వర్యంలో సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 51 మంది ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయ్యారు. వీరిలో ఏకంగా 20 మంది సివిల్స్ తుది ఫలితాల్లో మంచి ర్యాంకులతో విజేతలుగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మార్కులను 15 రోజుల్లోగా యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని కమిషన్ పేర్కొంది.

తెలుగు రాష్ట్రాల్లో యూపీఎస్సీ సివిల్స్ 2025లో మెరిసిన ఆణిముత్యాలు వీరే..

జశ్వంత్ చంద్ర 23వ ర్యాంకు
సృజన 55వ ర్యాంకు
భానోత్ లక్ష్మీ రచన 178వ ర్యాంకు
డీఎస్‌కే ప్రచేత్ 193వ ర్యాంకు
ఎస్ వర్షిత్ రెడ్డి 259వ ర్యాంకు
ఎం.పవన్‌కుమార్ రెడ్డి 297వ ర్యాంకు
వెలిమినేటి విక్రమసింహారెడ్డి 541వ ర్యాంకు
గుమ్మల శ్వేత 573వ ర్యాంకు
పల్లి ప్రమోద్ విష్ణు 640వ ర్యాంకు
గుమ్మల విజయసింహారెడ్డి 682వ ర్యాంకు
పోతుపురెడ్డి భార్గవ్ 738వ ర్యాంకు
పుదారి రాహుల్ 748వ ర్యాంకు
కుమ్మరి శ్రవణ్‌కుమార్ 768వ ర్యాంకు
అనిరుధ్ కత్తిమాని 786వ ర్యాంకు
కోరపోతుల శ్రీకర్‌రాజు 806వ ర్యాంకు
ఇస్లావత్ శ్రీరామ్ హర్ష 823వ ర్యాంకు
కట్టా ప్రత్యూష 908వ ర్యాంకు
గోగుల రాజశేఖర్ 920వ ర్యాంకు
గుగులోతు జితేందర్ నాయక్ 939వ ర్యాంకు

# విమానం జర్నీ చేసే వారికి అలర్ట్.. ఆ నీళ్లు తాగారో వాంతులు, విరోచనాలు అవుతాయ్




విమానంలో వచ్చే ట్యాప్ నీటి గురించి. మనకు బ్రష్ చేసుకోవాలన్నప్పుడు లేదా చేతులు, ముఖం కడుక్కోవాలనిపించినప్పుడు విమానంలోని ట్యాప్ నీటిని వాడటం సహజమే. కానీ ఆ నీరు నిజంగా ఎంత వరకు సురక్షితం? విమానాల్లో ఉపయోగించే నీరు విమానం నేల మీద ఉన్నప్పుడు..విమాన ప్రయాణం అంటే చాలా మందికి ఉత్సాహం, ఆనందం. కిటికీ పక్కన కూర్చొని మేఘాల మధ్య ప్రయాణించడం ఒక ప్రత్యేకమైన అనుభూతి. కానీ ఈ ప్రయాణంలో చాలా మందికి తెలియని ఒక చిన్న కానీ ఆసక్తికరమైన విషయం ఉంది. అదే విమానంలో వచ్చే ట్యాప్ నీటి గురించి. మనకు బ్రష్ చేసుకోవాలన్నప్పుడు లేదా చేతులు, ముఖం కడుక్కోవాలనిపించినప్పుడు విమానంలోని ట్యాప్ నీటిని వాడటం సహజమే. కానీ ఆ నీరు నిజంగా ఎంత వరకు సురక్షితం? విమానాల్లో ఉపయోగించే నీరు విమానం నేల మీద ఉన్నప్పుడు ప్రత్యేకమైన వాటర్ ట్యాంకుల్లో నీటిని నింపుతారు. ఆ ట్యాంకుల్లోనే ఆ నీరు నిల్వ ఉండి ప్రయాణ సమయంలో ఉపయోగిస్తారు. అ ట్యాంకులు విమానం పైకప్పులో ఉంటాయి. ఇక్కడే అసలు సమస్య ఉంది.

ఈ నీటి ట్యాంకులు, వాటికి అనుసంధానమైన పైపులు ఎపుడో ఏడాదికి ఒకసారి కానీ క్లీన్ చేయరు. దీని వల్ల కాలక్రమేణా వాటిలో బ్యాక్టీరియా లేదా ఇతర సూక్ష్మజీవులు చేరే అవకాశం ఉంటుంది. 40 వేల అడుగుల ఎత్తు వరకు విమానం ప్రయాణిస్తుంది. ఈ సమయంలో విపరీతమైన సూర్యరశ్మికి ఈ వాటర్ ట్యాంకులు గురవుతాయి. మళ్లీ నేలపైకి రాగానే వెంటనే చల్లబడిపోతాయి. ఈ పరిణామాలతో ఈ కోలి అనే బ్యాక్టీరియా డెవలప్ అవుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. కొంతమందికి విమాన ప్రయాణం తర్వాత వాంతులు, విరోచనాలు అవుతాయి. ప్రయాణం పడక అనుకుంటారు కానీ అసలు కారణం ఇదే అంటున్నారు నిపుణులు.అందుకే ఆరోగ్య నిపుణులు విమాన ప్రయాణంలో ట్యాప్ నీటిని తాగడం లేదా దానితో పళ్ళు తోమడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కొన్ని విమానాల్లో ప్రయాణికులకు ఇస్తున్న టీ లేదా కాఫీ కూడా ఈ ట్యాప్ నీటితోనే తయారవుతుంది. అంటే మనం గమనించకుండా అదే నీటిని పరోక్షంగా తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. అందుకే ప్రయాణ సమయంలో సీల్డ్ బాటిల్ వాటర్ తాగడం ఉత్తమమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు. మీ దగ్గర చిన్న వాటర్ బాటిల్ తీసుకెళ్లడం కూడా మంచి అలవాటు. చేతులు కడుక్కోవాల్సి వచ్చినా, వీలైతే సానిటైజర్ ఉపయోగించడం మంచిదని చెబుతున్నారు. చిన్న విషయంలా అనిపించినా. ఇలాంటి జాగ్రత్తలు మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. కాబట్టి ఇకపై మీరు విమానంలో ప్రయాణం చేస్తే ఒక విషయం మాత్రం గుర్తుంచుకోండి ు ట్యాప్ నీరు కనిపించినంత సురక్షితం కావచ్చు, కావకపోవచ్చు కూడా. అందుకే ముందుగానే జాగ్రత్త పడటం మంచిది.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |

# వ్యాపారం

## ఇన్వెస్టర్లకు రక్తకన్నీరు.. నిండా ముంచిన చమురు..

## 6 గంటల్లో దాదాపు ₹3 లక్షల కోట్లు ఆవిరి..!




యుద్ధం జరుగుతోంది సరే, మరి దాని ఇంపాక్ట్ ఏంటి? స్టాక్‌మార్కెట్లు పేకమేడల్లా పడిపోతున్నాయి, క్రూడాయిల్ ధరలు కుతకుత అంటున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం, మధ్యప్రాచ్యంలో గందరగోళం మధ్య, భారత స్టాక్ మార్కెట్ కుదేలైంది. వారంలో చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం (మార్చి 06) గణనీయమైన క్షీణతను నమోదు చేసింది.

యుద్ధం జరుగుతోంది సరే, మరి దాని ఇంపాక్ట్ ఏంటి? స్టాక్‌మార్కెట్లు పేకమేడల్లా పడిపోతున్నాయి, క్రూడాయిల్ ధరలు కుతకుత అంటున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం, మధ్యప్రాచ్యంలో గందరగోళం మధ్య, భారత స్టాక్ మార్కెట్ కుదేలైంది. వారంలో చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం (మార్చి 06) గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భయం భారత స్టాక్‌మార్కెట్‌లో బ్లడ్‌బాత్ క్రియేట్ చేశాయి. ఇటు సెన్సెక్స్..అటు నిఫ్టీ భారీగా నష్టపోవడంతో ఇన్వెస్టర్లు కుదేలయ్యారు. బిఎస్ఇ సెన్సెక్స్ 1,097 పాయింట్లు (1.37%) తగ్గి 78,918.90 వద్ద ముగియగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 కూడా 315.45 పాయింట్లు (1.27%) తగ్గి 24,450.45 వద్ద ముగిసింది.

పెట్టుబడిదారులు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో దాదాపు రూ. 3 లక్షల కోట్లు కోల్పోయారు. ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలు ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ మార్కెట్ల నుండి బలహీనమైన సంకేతాలు, పెట్టుబడిదారులు భారీగా లాభాల బుకింగ్ చేయడం అని భావిస్తున్నారు. గత వారాంతంలో, అమెరికా, ఇజ్రాయెల్ ఉ ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులతో ప్రతీకారం తీర్చుకుంటోంది. హార్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాలకు అంతరాయం కలిగించింది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు వి80 కంటే ఎక్కువగా పెరిగాయి. అయితే, శుక్రవారం ఉదయం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 2.4% తగ్గి వి83.21కి చేరుకుంది

## మీరు సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా? ముందుగా ఇవి తెలుసుకోండి..



వాహనం చరిత్రను గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రమాద రికార్డులు, బీమా క్లెయిమ్‌లు, యాజమాన్య సమాచారం వాహనం ఏదైనా పెద్ద నష్టాన్ని చవిచూసిందో లేదో వెల్లడిస్తుంది. ా 2026లో ఉపయోగించిన కారు కొనడం తెలివైన నిర్ణయం కావచ్చు. కానీ మీరు దానిని కొనుగోలు చేసే ముందు పరిగణించవలసిన అనేక విషయాలు ఉన్నాయి. అందుకే ఉపయోగించిన కారు కొనడానికి ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

ఉపయోగించిన కారు కొనాలని ప్లాన్ చేస్తున్నప్పుడు మొదటి అడుగు బడ్జెట్‌ను సెట్ చేయడం. భారతదేశంలో ఇందులో కారు ధర మాత్రమే కాకుండా రీ-రిజిస్ట్రేషన్, బీమా లేదా మైనర్ సర్వీసింగ్ వంటి అదనపు ఖర్చులు కూడా ఉండాలి. కొనుగోలుదారులు తరచుగా సీట్ కవర్లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌లు లేదా అల్లాయ్ వీల్స్ వంటి ఉపకరణాలను పట్టించుకోరు. ఇది మొత్తం ఖర్చును పెంచుతుంది. అందుకే బడ్జెట్‌ను కలిగి ఉండటం ముఖ్యం.ప్రతి కొనుగోలుదారుడి అవసరాలు భిన్నంగా ఉంటాయి. అలాగే వీటిని ముందుగానే గుర్తించడం ఎంపికలను తగ్గించడంలో సహాయపడుతుంది. కారు ప్రధానంగా నగరంలో ప్రయాణించడానికి లేదా సుదీర్ఘమైన రోడ్డు ప్రయాణాలకు ఉపయోగించబడుతుందా అని మీరే ప్రశ్నించుకోండి. మీకు ఏది ముఖ్యమో నిర్ణయించుకోండి. ఇంధన సామర్థ్యం, క్యాబిన్ స్థలం లేదా సౌకర్యం. పెట్రోల్, డీజిల్, జచీ+ లేదా ఎలక్ట్రిక్ ఇంజిన్ మధ్య ఎంచుకోవడం కూడా ఒక ముఖ్యమైన దశ. ట్రాన్స్మిషన్ ఎంపిక ఉ మాన్యువల్ లేదా ఆటోమేటిక్ ఉ కూడా పరిగణించాలి.మీరు కారును చూసే ముందు మీ బడ్జెట్, అవసరాలకు తగిన మోడల్‌ను కనుగొనడానికి సమయం కేటాయించండి. పునఃవిక్రయ విలువను తనిఖీ చేయండి. అలాగే నిర్దిష్ట మోడల్‌లతో సాధారణ సమస్యలను అర్థం చేసుకోండి. నిర్వహణ ఖర్చులు చాలా ముఖ్యమైనవి. అందుకే భారతదేశంలో విడిభాగాల లభ్యత, ధరలు చాలా ముఖ్యమైనవి. మీరు చెల్లించాల్సిన దాని గురించి ఖచ్చితమైన అంచనాను పొందడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, స్థానిక డీలర్ల నుండి ధరలను సరిపోల్చండి. ఇలా తెలుసుకోవడం వల్ల మీరు డబ్బును ఆదా చేసుకోవచ్చు.

# క్రీడలు

## టీమిండియాలో వాడు మా జట్టులో ఉంటే బాగుండేది.. నా అల్లుడూ ఉన్నా వేస్ట్



టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై టీం ఇండియా అద్భుత విజయం సాధించింది. ఈ గెలుపుపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ భిన్నాభిప్రాయాన్ని తెలిపారు. ఒత్తిడిలో భారత్ రాణించిన తీరును ప్రశంసించిన అఫ్రిదీ, ముఖ్యంగా బుమ్రా బౌలింగ్‌ను కొనియాడారు. ఆ వివరాలు..

టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఏడు పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి ఫైనల్‌కు దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు రషీద్ లతీఫ్, మహమ్మద్ అమీర్, షాహిద్ అఫ్రిదీ వంటి వారు టీం ఇండియా గెలవదని ప్రిడిక్షన్లు చేశారు. వారి సొంత జట్టు పాకిస్తాన్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించిన నేపథ్యంలో, తమ జట్టు లోపాలను సరిచేసుకోకుండా భారత్‌పై ప్రతికూల వ్యాఖ్యలు చేశారు.

టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఏడు పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి ఫైనల్‌కు దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు రషీద్ లతీఫ్, మహమ్మద్ అమీర్, షాహిద్ అఫ్రిదీ వంటి వారు టీం ఇండియా గెలవదని ప్రిడిక్షన్లు చేశారు. వారి సొంత జట్టు పాకిస్తాన్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించిన నేపథ్యంలో, తమ జట్టు లోపాలను సరిచేసుకోకుండా భారత్‌పై ప్రతికూల వ్యాఖ్యలు చేశారు.

వాంఖడే స్టేడియంలో గురువారం జరిగిన ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో, ఇంగ్లాండ్ బ్యాటర్ జాకబ్ బెథెల్ 105 పరుగులతో పోరాడినప్పటికీ, టీం ఇండియా విజయాన్ని సొంతం చేసుకుంది. మ్యాచ్ ఆఖర్లో జస్ ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌కు విజయాన్ని అందించారు.

## ఫైనల్‌కు ముందే టీమిండియాకు షాకింగ్ న్యూస్..



టీమిండియా ఫైనల్ మ్యాచ్ కోసం కీలక మార్పు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో టీమిండియా స్టార్ ప్లేయర్ మిస్ట్రీ స్పిన్నర్‌పై వేటు పడనున్నట్లు తెలుస్తోంది. సెమీస్‌లో విఫలమవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

×చీణ జం ఛ్గీ: టీ20 వరల్డ్ కప్ 2026 ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. సెమీఫైనల్‌లో భారత జట్టు ఇంగ్లాడ్ ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. వాంఖడేలో జరిగిన ఈ మ్యాచ్ తర్వాత భారత జట్టులో ఒక కీలక మార్పు జరిగే అవకాశంపై చర్చ జరుగుతోంది.

సెమీఫైనల్‌లో నిరాశపరిచిన వరుణ్ చక్రవర్తి..

భారత్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (ఘుతీబఅ జష్ఘ్రుఎతీఘుఝుతీష్ట్రఎ) సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయలేకపోయాడు. ఇంగ్లాండ్‌పై బౌలింగ్ చేసిన అతను 4 ఓవర్లలో 64 పరుగులు ఇచ్చి, 1 వికెట్ మాత్రమే తీసుకున్నాడు. దీంతో ఇది అతని టీ20 కెరీర్‌లో అత్యంత ఖరీదైన స్పెల్‌లలో ఒకటిగా నిలిచింది. అయితే ఈ టీమిండియా మిస్ట్రీ స్పిన్నర్ జోస్ బట్లర్ (జీశీం దీబ్‌శ్రీవతీ) కీలక వికెట్ తీసినప్పటికీ మిగతా సమయంలో ఇంగ్లాండ్ బ్యాటర్లు అతని బౌలింగ్‌లో భారీగా పరుగులు సాధించారు.

ఫైనల్‌కు ముందు వ్యూహంలో మార్పులు..

ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర స్టేడియంలో జరగనుంది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నట్లు సమాచారం. న్యూజిలాండ్‌పై బౌలింగ్ బలాన్ని పెంచేందుకు ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పులు చేసే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి.

వరుణ్ స్థానంలో ఎవరు?

వరుణ్ చక్రవర్తి స్థానంలో మరో అనుభవజ్ఞుడైన స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు కుల్దీప్ యాదవ్ (ఖబశ్రీనవవజూ్ఘఝుజ). కుల్దీప్ తన స్పిన్‌తో ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కుదేలు చేయగల సామర్థ్యం కలిగిన బౌలర్‌గా గుర్తింపు పొందాడు. అతనికి అవకాశం ఇస్తే న్యూజిలాండ్ బ్యాటర్లకు పెద్ద సవాల్ కావచ్చు.

మరో ఆల్‌రౌండర్‌కు కూడా అవకాశం?

జట్టులో బ్యాటింగ్-బౌలింగ్ సమతౌల్యం కోసం ఒక అదనపు ఆల్‌రౌండర్‌ను కూడా తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ఫైనల్‌కు ముందు భారత్ తీసుకునే పెద్ద వ్యూహాత్మక నిర్ణయంగా మారవచ్చు.

ఇప్పుడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (ూబతీఘుఎబఘుతీ ్ఘఝుజ), కోచింగ్ స్టాఫ్ తీసుకునే నిర్ణయం టీమ్ ఇండియాను వరల్డ్ చాంపియన్‌గా నిలబెడుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# 'ప్రేమకు థ్యాంక్స్'.. త్రిషను చూసి ఫిదా అవ్వాల్సిందేనా?



సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్నేళ్లుగా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరిస్తున్న స్టార్ అండ్ సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సంపాదించుకున్న త్రిష.. ఇప్పటికీ అదే గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా త్రిష ఎంతో యాక్టివ్ గా ఉంటారు. తరచూ తన ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ట్రెండింగ్ లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె చీరకట్టులో దిగిన ఫోటోలు షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. క్రీమ్ కలర్ పట్టుచీరలో త్రిష కనిపించిన ఆ ఫోటోలు అభిమానులను, సినీ ప్రియులను ఫిదా చేస్తున్నాయి వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాూంజవతీఅంవఎవత్ ఆ ఫిక్స్ ను షేర్ చేస్తూ "ఎల్లప్పుడూ నా అభిమానులుగా ఉండి నాకు ప్రేమ చూపిస్తున్నందుకు ధన్యవాదాలు" అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. త్రిష ధరించిన క్రీమ్ కలర్ పట్టుచీరకు గ్రీన్ కలర్ స్టోన్స్ తో ఉన్న నెక్ సెట్ మరింత అందం తీసుకొచ్చింది. ఏదేమైనా సింపుల్ మేకప్, చిన్నపాటి చిరునవ్వుతో త్రిష మెరిసిపోయారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నడుము అందాలతో మాయ చేస్తోన్న కృతి



కస్టడీ మూవీతో తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చిన అందాల భామ కృతి శెట్టికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. ఉప్పెన సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ మతి పోగొట్టే కలల రాకుమారిగా మారిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇన్ స్టాగ్రామ్ లో అమ్మడుకి ఫాలోయింగ్ కూడా పెరిగిపోయింది. ప్రస్తుతం కృతి శెట్టికి ఇన్ స్టాగ్రామ్ లో 5.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.ఈ కారణంగా ఆమె సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటో షేర్ చేసిన అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. కృతి శెట్టి అభిమానులు అయితే ఆమెని తమ ఏంజెల్ లా చూస్తారు. ఇలాంటి ఆదరణ అతి కొద్ది మంది హీరోయిన్స్ కి మాత్రమే దొరుకుతుంది. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలో వరుసగా హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. తరువాత కథల ఎంపికలో లోపల కారణంగా వరుస మూడు ఫ్లాప్ లు ఖాతాలో వేసుకుంది.తాజాగా నాగ చైతన్యతో చేసిన కస్టడీ మూవీకి కూడా నెగిటివ్ టాక్ వస్తోంది. కెరియర్ పరంగా కస్టడీ మూవీ తనకి హెల్ప్ అవుతుందని కృతి శెట్టి భావించింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో గట్టిగా పాల్గొని అన్ని విషయాలని షేర్చేసుకుంది. అలాగే ప్రమోషన్స్ ఈవెంట్స్ లో కలర్ పుల్ కాస్ట్యూమ్స్ తో అందరిని మెస్మరైజ్ చేసింది.

ట్రెడిషనల్ లుక్ లోనే దర్శనం ఇచ్చిన అందాల ప్రదర్శన చేస్తూ వీక్షకులకి నేత్రానందం అందించింది. తాజాగా ఈ అమ్మడు కస్టడీ ప్రమోషన్స్ సందర్భంగా ధరించిన కాస్ట్యూమ్స్ తో ట్రెడిషనల్ స్టైల్ లోనే ఉండే నడుము అందాలు కనిపించే విధంగా హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. పది గంటల్లో ఏకంగా 4.96 లక్షల మందికి పైగా ఈ ఫోటోలని లైక్ చేయడం విశేషం. ఈ ఫోటోలలో కృతి శెట్టి స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని వెడ్డింగ్ కాస్ట్యూమ్స్ లో మెస్మరైజ్ చేస్తోంది.ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. అతిలోక సుందరిలాంటి అందంతో మెరిసిపోతోన్న కృతి శెట్టిని కరెక్ట్ గా వాడుకుంటే ఆమెలో బెస్ట్ యాక్టర్ బయటకోస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. కథల ఎంపిక విషయంలో కాస్తా కేర్ తీసుకొని ముందుకి వెళ్లాలని కోరుకుంటున్నారు.

# ముక్కుకు ముక్కెరతో గుండె గిల్లుతున్న ఆషిక



ముక్కుకు ముక్కెరతో గుండె గిల్లుతున్న అందాల భామ ఆషిక రంగనాథ్ లేటెస్ట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఈ కన్నడ కస్తూరి తన కొత్త స్టైలింగ్‌తో తెలుగు ప్రేక్షకుల మనసులను కొల్లగొట్టేస్తోంది. కేవలం ముక్కెర మాత్రమే కాదు.. తను ఎంచుకున్న డిజైనర్ లుక్కుకు తగ్గట్టే చేతిలో ఆ తెల్లని గులాబీని పట్టుకుని కనిపిస్తున్న తీరు అభిమానుల గుండె గిల్లుతోంది. ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ మిక్స్ అయిన ఈ లుక్‌లో ఆషిక మెరిసిపోతుంటే --అందమైన గులాబీ సంథింగ్ అమ్మడూ..- అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు.- రానా నిర్మాతగా సెటిలైపోతాడా? ఈ అద్భుతమైన లుక్ వెనుక పెద్ద టీమ్ కృషి ఉందని ఆషిక పేర్కొంది. -ఫర్ ఏ వెరీ స్పెషల్ ఈవెంట్- అంటూ తన ఇన్‌స్టాలో ఫోటోలు షేర్ చేసిన ఈ భామ..ఇంత తక్కువ సమయంలో తన కోసం ఈ కస్టమ్ లెహంగాను సిద్ధం చేసిన శ్రద్ధా పొన్నప్పకు థాంక్స్ చెప్పింది. అలాగే తన నగలు, మేకప్, హెయిర్ స్టైలింగ్ చేసిన నిపుణులకు పూర్తి క్రెడిట్ ఇచ్చింది. అయితే ఇంతకీ ఆ -వెరీ స్పెషల్ ఈవెంట్- ఏంటి? అన్న వివరాలను మాత్రం ఆషిక సస్పెన్స్‌లో పెట్టింది. ఆ ఈవెంట్ వివరాల కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ాశ్రీంశీ =ముం - టాప్ స్టోరి: సవాళ్ల ఎదురైనా హుందాతనంలో తగ్గరు తెలుగు సినిమాల ప్రస్థానం: నందమూరి కళ్యాణ్ రామ్ సరసన -అమిగోస్- సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఆషిక.. కింగ్ నాగార్జున హీరోగా వచ్చిన -నా సామిరంగ- చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇందులో -వరాలు-గా తన పల్లెటూరి పడచు పాత్రతో కుర్రకారును కట్టిపడేసింది. ఈ సినిమా తనకి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చిపెట్టడమే కాకుండా వరుస అవకాశాలు దక్కేలా చేసింది. కెరీర్ పరంగా బిజీ.. 2026 సంవత్సరం ఆషిక రంగనాథ్ కెరీర్‌లో చాలా బిజీగా ఉండబోతోంది. మాస్ మహారాజా రవితేజ సరసన కిషోర్ తిరుమల దర్శకత్వంలో నటించిన -భర్త మహాశయులకు విజ్ఞప్తి- ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. అంతేకాకుండా మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం -విశ్వంభర-లో కూడా ఆషిక కీలక పాత్ర పోషిస్తోంది. ఇది ఏప్రిల్ 2026లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! డిజిటల్ పైనా దృష్టి.. కేవలం సినిమాలే కాకుండా, ఆషిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కూడా దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే కొన్ని ప్రముఖ ఓటీటీ సంస్థలతో వెబ్ సిరీస్‌ల కోసం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన కన్నడ హిట్ చిత్రం -గత వైభవమ్- తెలుగు వెర్షన్ కూడా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. మునుముందు మరిన్ని స్ట్రెయిట్ తెలుగు వెబ్ సిరీస్‌లలో కూడా ఈ ముక్కెర సుందరి కనిపించనుంది.

# వైవాహిక బంధానికి 15 ఏళ్లు.. బన్నీతో స్వీట్ మూమెంట్స్ షేర్ చేసిన స్నేహా రెడ్డి!



వైవాహిక బంధానికి 15 ఏళ్లు.. బన్నీతో స్వీట్ మూమెంట్స్ షేర్ చేసిన స్నేహా రెడ్డి! టాలీవుడ్ స్టార్ కపుల్ అల్లు అర్జున్ - స్నేహా రెడ్డి నేడు (మార్చి 6న) తమ 15వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. టాలీవుడ్ స్టార్ కపుల్ అల్లు అర్జున్ - స్నేహా రెడ్డి నేడు (మార్చి 6న) తమ 15వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా స్నేహ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఎమోషనల్ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. "15 ఏళ్ల ప్రయాణం.. మన ప్రేమతో నిండిన ప్రపంచం, ఇద్దరు పిల్లలు, స్వీట్ పప్పీస్..ఇలా ఎన్నో తీపి జ్ఞాపకాలు" అంటూ ఆమె పెట్టిన పోస్ట్ చూసి అభిమానులు మురిసిపోతున్నారు. బన్నీ దంపతులకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల పర్వం కొనసాగుతుంది..ఆ విశేషాలు చూద్దాం వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాూంజవతీఅంవఎవత్ 15 ఏళ్ల జ్ఞాపకాలు.. స్నేహ ఎమోషనల్ నోట్: ఈ 15వ పెళ్లిరోజు సందర్భంగా స్నేహ రెడ్డి తన ఇన్స్టాగ్రామ్ లో ఒక ఫోటోను షేర్ చేస్తూ పెట్టిన మెసేజ్ అందరి హృదయాలను హత్తుకుంటోంది. 'ప్రతి అధ్యాయంలోనూ నాకు తోడుగా ఉన్నందుకు ధన్యవాదాలు, ఎన్నో తీపి జ్ఞాపకాలు నాకు ఇచ్చావు' అంటూ బన్నీపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఇక అల్లు అర్జున్ కూడా స్నేహకి 'నువ్వు లేకపోతే ఈ 15 ఏళ్ళు ఇలా వుండేది కాదు' అని ఆమె పైన ప్రేమను సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. ఇక అల్లు అర్జున్ గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ప్రయాణంలో స్నేహ ఒక పిల్లర్‌లా నిలబడ్డారు. ఈ రోజు అల్లు ఫ్యాన్స్ అందరూ హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ అల్లు కపుల్ అంటూ సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

# పెద్ది.. అచ్చియమ్మ సర్ ప్రైజ్ మెగా పవర్ స్టార్ రామ్




పె: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ పెద్దిపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉండగా.. ప్రమోషన్లు జోరుగా జరుగుతున్నాయి. శుక్రవారం (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా పెద్ది మూవీ టీమ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఆమె పాత్రకు సంబంధించిన స్పెషల్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు సానా జాన్వీ కపూర్ కు బర్త్ డే విషెస్ చెబుతూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. - వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! "మీతో కలిసి పని చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. సినిమాలో మీ పవర్ ఫుల్ పాత్రను ప్రేక్షకులు వెండితెరపై చూసే రోజు కోసం నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. అయితే సినిమాలో జాన్వీ అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించనుంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువతిగా ఆమె పాత్రను దర్శకుడు రూపొందించినట్లు సమాచారం.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.